www.suryaa.com
సూర్య 18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం 20, ఫిబ్రవరి 2025 8 పేజీలు



# కేంద్రంది ప్రజా వ్యతిరేక బడ్జెట్

- బడ్జెట్ పై కేంద్రం పునరాలోచించాలి
- ప్రజలు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు బడ్జెట్లో చేర్చాలి
- కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తే చూస్తూ ఊరుకోం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- జిల్లా కేంద్రంలో వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన



2లో



- ఈ ఎండాకాలంలో 48 నుంచి 49 డిగ్రీల వరకు టెంపరేచర్ల నమోదు ???
- ముందస్తు యాక్షన్ ప్లాన్‌ను ప్రిపేర్ చేసుకోవాలి

# వామ్మో

## ఎండా కాలం వచ్చేసింది

కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) - వేసవి రాకముందే ఎండలు భగభగ మండిపోతున్నాయి. సాధారణంగా వేసవి కాలం ఏప్రిల్ నుంచి మే వరకు ఉంటుంది. ఆ సమయంలో ఎండలు దంచికొడతాయి. కానీ ఈ ఏడాది ఫిబ్రవరి నుంచే భానుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. రోజురోజుకు వాతావరణంలోమునుపు ఎన్నడూ లేనివిధంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఎండ ప్రభావం పెరగడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఈ ఎండల కారణంగా ఉక్కపోత విపరీతంగా పెరిగిపోయి ఇప్పటికే 2023లో రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక టెంపరేచర్లు రికార్డ్?కాగా.. ఈసారి దానిని మించి నమోదయ్యే ప్రమాదం ఉందని వెదర్ ఎక్స్?పర్ట్స్ హెచ్చరిస్తున్నారు. ఈ ఎండాకాలంలో 48 నుంచి 49 డిగ్రీల సెల్సియస్ వరకు టెంపరేచర్లు టచ్ అయ్యే ప్రమాదం లేకపోలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆగ్నేయం నుంచి వేడి గాలుల ప్రభావం మొదలవడంతో ఫిబ్రవరిలోనే టెంపరేచర్లు సాధారణం కన్నా మూడు డిగ్రీలు ఎక్కువగా నమోదవుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 2-4 డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికారులకు ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది.

2లో



## ఘనంగా ఎంపీ రామ సహాయం

# జన్మదిన వేడుకలు

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ : స్థానిక రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ వారి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి గారి జన్మదిన సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయుకుల సమక్షంలో ఘనంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించినారు.అనంతరం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి కి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ చరవాణి ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..



## చిట్ట చివరి ఆయకట్టుకు

# సాగునీరు అందించాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- సాగునీటి విడుదలపై పటిష్ట కార్యాచరణ
- అధికారులు సమన్వయంతో సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి
- సాగునీటి పై నీటిపారుదల, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, ఫిబ్రవరి -19 : చిట్ట చివరి ఆయకట్టుకు సాగునీరందలా పకడ్బందీ ప్రణాళిక చేపట్టి, కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో సాగునీటి సరఫరా పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సాగునీటి సరఫరాకి ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేయాలన్నారు.

2లో



## బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశంలో

మాజీ ఎంపీ నామ

2లో




2లో

## నిరంతర విద్యుత్ అందించాలి..

- తాగునీటి సమస్యను పరిష్కరించాలి
- అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి
- టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

# కేంద్రంది ప్రజా వ్యతిరేక బడ్జెట్





**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)–** కేంద్రప్రభుత్వం ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య, మధ్యతరగతి వర్గాలకు, పేదలకు మేలుచేసే బడ్జెట్ కాదని, కేవలం కార్పొరేట్ శక్తులకు, సంపన్నవర్గాల మేలు చేసే బడ్జెట్ మాత్రమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు విమర్శించారు. వామపక్ష పార్టీలు ప్రతిపాదించిన ప్రజల ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను ఆమోదించి బడ్జెట్ ప్రెవేశపెట్టాలని, కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల జాతీయ కమిటీల పిలుపులో భాగంగా బుధవారం సిపిఐ, సిపిఎం, ఎమ్మెల్ పార్టీల ఆధ్వర్యంలో కార్యాలాయాల నుంచి ప్రదర్శనగా బస్టాండు సెంటర్లోని అమరవీరుల స్తూపం వద్దకు చేరుకొని నిరసన తెలిపారు. కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని కార్యకర్తను ఉద్దేశించి మాట్లాడారు. రైతులకు, కార్మికులకు వ్యతిరేకమైన బడ్జెట్ ను కేంద్రం ప్రవేశపెట్టిందని, విద్య, వైద్యరంగాలని నిర్వీర్యం చేసేవిందంగా బడ్జెట్ ఉందన్నారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలను, పేద వర్గాలను కేంద్రం విస్మరించిందని ఈ బడ్జెట్ ను మార్చాలన్నదే వామపక్షాల ప్రధాన డిమాండ్ అని అన్నారు. పారిశ్రామిక వేత్తలకు, పెట్టుబడి దారులకు రాయితీలు కల్పిస్తూ పెదాలపై పన్నుల భారం మోపుతున్నారని, కేంద్రంకు వస్తున్న రాబడిలో 97 శాతం పేదల కష్టార్జితమేనని, సంపన్నులు చెల్లించేది కేవలం మోడీ శాతం మాత్రమేనన్నారు. దేశంలో ఉన్న 200 మంది శత కోటీశ్వరులపై నాలుగు శాతం సంపాదపన్ను విధించాలని, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరకు హామీ ఇవ్వాలని, భీమా రంగంలో ఎఫ్డిఐని పూర్తిగా విరమించుకోవాలని, ప్రవేటీకరణకు స్వస్తి చెప్పాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయని, ఉపాధి హామీ పథకాన్ని యాభై శాతం నిధులు, రాష్ట్రాలకు నిధులు పెంచాలని, పెట్రోలియం ఉత్పత్తులపై పన్నులు రద్దు చేయాలని, కార్మికులు, పేదలు, వ్యవసాయం, విద్య, వైద్యం వంటి రంగాలకు కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్రం స్పందించకుంటే వామపక్షాల ఉద్యమాలు ఉధృతిని పెంచుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వరరావు, న్యూ డిమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వర్రావు, న్యూ డిమోక్రసీ (చంద్రన్న) జిల్లా నాయకులు కందగట్ల సురేందర్, ఎమ్మెల్ మాస్ లైన్ జిల్లా నాయకులు పి సతీష్ ధర్నానుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, రత్నకుమారి, ఫహీమ్, లిక్కి బాలరాజు, కె బ్రహ్మచారి, రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, వీరన్న, కందుకూరి, నందిపాటి రమేష్, అభిమన్యు, నాగకృష్ణ, లక్ష్మి, జె సీతారామయ్య, ఉమ, అలీముద్దీన్, ఏం రాజశేఖర్, నక్కా లావణ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్ట చివరి ఆయకట్టుకు సాగునీరు అందించాలి

మొదటి పేజీ తరువాయి



హెడ్ ఎండ్‌లో ఉన్న రైతులు, చివరి ఆయకట్టు రైతుకు నీరు చేరేలా సహకారం అందించాలన్నారు. నీటిపారుదల అధికారులకు ఈ విషయమై సహకరించాలని, ఈ దిశగా రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని కోరారు. నీటిపారుదల, వ్యవసాయ, విద్యుత్ శాఖల మధ్య సమన్వయం ఉండాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ వారి పరిధిలో క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ చురుకుగా ఉండాలని, ఏ సమస్య ఎదురైనా పరిష్కరించే విధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. రైతులు ఎంతో వ్యయ ప్రయాసాలకోర్చి సాగు చేస్తారని, పంటకు నీరు రాకపోతే నష్టపోతారని, సైంటిఫిక్ గా నీటిని కేటాయించాలన్నారు. సమస్యలు ఎక్కడెక్కడ తలెత్తుతాయో ముందుగా అనలైజ్ చేసి, అందుకనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. సంబంధిత శాఖలు జాయింట్ టీమ్ లు గా ఏర్పడి, సమన్వయంతో వ్యవహరించాలన్నారు. గ్రామాల వారిగా టీముల ఏర్పాటు చేయాలన్నారు. నీటి విడుదల షెడ్యూల్ రూపొందించాలని, ఏ గ్రామం, ఏ ప్రాంతానికి ఎప్పుడు నీటి విడుదల చేసేది ముందస్తుగా తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ అధికారులు, నీటిపారుదల ఇంజనీర్లతో టచ్ లో ఉండాలన్నారు. ఏ ఒక్క రైతు సాగునీటి విషయమై ఇబ్బందులు పడకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర విద్యుత్ అందించాలి..

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అంతరాయం లేకుండా విద్యుత్ నిరంతరంగా సరఫరా అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని విద్యుత్, తాగునీరు, సాగునీరు, రేషన్ కార్డ్ దరఖాస్తుల పరిశీలన, రైతు భరోసా దరఖాస్తుల నమోదు ప్రక్రియలపై అధికారులతో టెలికాన్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ప్రజల గృహ, వాణిజ్య అవసరాలకు అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆటో జనరేటర్లు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతు భరోసా దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియలో భాగంగా పార్షియల్ సబ్ డివిజన్ మార్కింగ్ ఆప్షన్ అందుబాటులోకి వచ్చినందున తహసిల్దారులు, మండల వ్యవసాయ అధికారులు తమ పరిధిలోని వ్యవసాయానికి యోగ్యం కానీ భూముల మార్కింగ్ ప్రక్రియను వారం రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో యూరియా ఎంత అందుబాటులో ఉంది...? ఎంత అవసరం పడుతుందో తగిన నివేదికల సమర్పించాలని, రైతులకు తగినంత ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని సాగు అవసరాలకు నీరు అందేలా ఇరిగేషన్, మండల వ్యవసాయ అధికారులు, తహసిల్దార్లు సమన్వయంతో పర్యవేక్షించి చివరి రైతులకు కూడా సాగునీరు అందేలా చూడాలి అన్నారు. జిల్లాలో రైతు భరోసా ఫిర్యాదులపై సమగ్ర నివేదికలు మండల, జిల్లాస్థాయిలో అందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో తాగునీటి అవసరాలకు సరిపడా నీరు ఉందని కలెక్టర్ అన్నారు. తాగునీటి సరఫరాలో వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం ద్వారా వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా చూడాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ సెక్రటరీలు ఏ వార్డులో ఏ పంచాయితీలో తాగునీటి సరఫరాకు సమస్యలు ఉన్నాయో గుర్తించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తాగునీటి ట్యాంకులను ప్రతినెలా రెండు సార్లు శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లాలని ఆదేశించారు. ఎంపీడీవోలు, ఎంపీలు తమ పరిధిలోని పాత మోటర్లు బాగు చేసి వాటిని అదనంగా అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి గ్రామంలో 10 శాతం మోటర్లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున కొత్త రేషన్ కార్డ్ ల పంపిణీ ఎన్నికల అనంతరం చేపడతామని కలెక్టర్ అన్నారు. మీ సేవలో కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలన పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో సోలార్ పవర్ ప్లాంట్‌ల స్థాపన కోసం స్థల గుర్తింపును పూర్తి చేయాలని కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీవోలను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి,సంబంధిత జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఎంఏఓలు, ఎంసీఎస్ లు, డిఇలు, మిషన్ భగీరథ, విద్యుత్ శాఖ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారుల పొలం బాట



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** వ్యవసాయ క్షేత్రాలకు విద్యుత్ సరఫరా చేసే క్రమంలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకురావాలని విద్యుత్ శాఖ డిఈ రంగస్వామి సూచించారు. బుధవారం ఆయన మండల పరిధిలోని నరసాపురం, పెంట్లం, అన్నపురెడ్డిపల్లి పంచాయతీ గ్రామాల్లోని వ్యవసాయ క్షేత్రాలలో పర్యటించి పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ క్షేత్రాలలో ఏమైనా స్తంభాలు వంగిపోయిన, ట్రాన్స్ఫార్మర్లు చెడిపోయినప్పుడు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని, మోటార్లకు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్ మోటార్ల వద్ద రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ సమస్యలు వచ్చినప్పుడు సొంతగా మరమ్మతులు చేసుకొని ప్రమాదాలకు గురి కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ రవి, ఏఈ సాయి తరుణ్, లైన్ ఇన్స్పెక్టర్ రమేష్, విద్యు శాఖ సిబ్బంది, రైతులు, తదితరులు ఉన్నారు.

# వామ్మో ఎండా కాలం వచ్చేసింది

మొదటి పేజీ తరువాయి

గడచిన శనివారం పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3–5 డిగ్రీలు ఎక్కువగా రికార్డయినట్లు వాతావరణ శాఖ తెలిపింది. గరిష్ట ఉష్ణోగ్రతలు 35 నుంచి 37 డిగ్రీల మధ్య నమోదైనట్లు వాతవారణ శాఖ తెలిపింది. రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 37.7, ఆ తరువాత స్థానం మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 37.6 డిగ్రీల చొప్పున నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. నిరుడు ఇదే టైంతో పోలిస్తే పలు జిల్లాలో ఉష్ణోగ్రతలు రెండు డిగ్రీలు అధికంగా రికార్డయ్యాయి. ఎండాకాలంలో టెంపరేచర్లు పెరిగితే ఏం చేయాలనేదానిపై జిల్లా యంత్రాంగం ముందస్తు యాక్షన్ ప్లాన్?ను ప్రిపేర్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. స్కూలు పిల్లలు, వృద్ధులపై ఎండల ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది కాబట్టి.. వారిని దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు రూపొందించుకోవాలని చెబుతున్నారు. వడదెబ్బ ఘటనలను తగ్గించుకునేందుకు ఆరోగ్య శాఖ తీసుకోవాల్సిన చర్యలపై సిద్ధమవ్వాలంటున్నారు. విపత్తు నిర్వహణ, రెవెన్యూ, హెల్త్, ఎడ్యుకేషన్, వెదర్ డిపార్ట్?మెంట్లు సంయుక్తంగా దీనిపై కార్యాచరణ రూపొందించాలని చెబుతున్నారు.

## బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశంలో – మాజీ ఎంపీ నామ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన బుధవారం నాడు తెలంగాణ భవన్, హైదరాబాద్‌లో జరిగింది. ఈ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రస్తుత మరియు మాజీ ఎంపీలు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డిసిసిబి, డిసిఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇంచార్జీలు హాజరయ్యారు.

# అప్పికట్ల బాలకృష్ణ మృతదేహానికి నివాళులర్పించిన సాబీర్ పాషా



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–** అప్పికట్ల బాలకృష్ణ మృతదేహానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ బాలకృష్ణ మరణం ఈ ప్రాంత ఉద్యమాలకు తీరని లోటని, ఈ ప్రాంతంలో 25 సంవత్సరాల నుంచి హమాలి వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ )స్థాపించి అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేసారని తెలిపారు. అందరితో స్నేహంగా ఉండే మంచి నాయకున్ని కోల్పోయామని ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాలకృష్ణ మరణం పట్ల వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలుపుతూ..సిపిఐ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కంచర్ల జములయ్య, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎస్కె చాంద్ పాషా,యాస రోశయ్యఏఐటీయూసీ నాయకులు కొట్టే శ్రీను,ఊడల సుధా,చంద్రమౌళి కొట్టే నరేష్,అప్పికట్ల ప్రసాద్,సట్టు రామారావు పాల్గొన్నారు.

## మాజీ అయినా తాజాగా శానిటేషన్ పనులు చేపిస్తున్న మాజీ కౌన్సిలర్ వార రవి





**ఇల్లందుటౌన్, సూర్య(మేజర్‌న్యూస్)–** అతను ఒక మాజీ కౌన్సిలర్ ఐదు ఏండ్లు వార్డు కౌన్సిలర్‌గా పనిచేసి అధికారుల ప్రజాప్రతినిధుల ద్వారా పట్టణంలోని ఒకటో వార్డు అయిన సత్యనారాయణ పురాన్ని తన శక్తి మేరకు అభివృద్ధి పథంలో నడిపించాడు. ఆయనే ఒకటో వార్డు కౌన్సిలర్ వార రవి. పదివి ఉన్నా లేకున్నా నిత్యం ప్రజా సేవలోనే తను పని చేస్తానని అన్నారు. ఈ క్రమంలో సత్యనారాయణ పురం ప్రధాన రహదారిలో ఎక్కడికక్కడ చెత్తాచెదారం నిండిపోవడంతో కాలువలో సిల్ట్ పేర్కొని అపరిశుభ్రంగా మారడంతో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ మునిసిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ దృష్టికి తీసుకుపోవడంతో స్పందించిన వారు అధికారులతో, సిబ్బందితో మాట్లాడి ఒకటో వార్డులో మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అందుకు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఇల్లందు జేకెఓసి నడిపించాలని సింగరేణి డైరెక్టర్ కొప్పులకు వినతి పత్రం అందజేసిన ఏఐటీయూసీ ప్రతినిధి బృందం



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్‌న్యూస్)–** ఇల్లందు జేకేఓసి ని నడిపించాలని కార్మికులను బదిలీ చేయకూడదని కోరుతూ బుధవారం సింగరేణి డైరెక్టర్ పిపి కొప్పుల వెంకటేశ్వర్లును ఏఐటీయుసీ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యునీయన్ కేంద్ర కమిటీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్యలు మాట్లాడుతూ ఇల్లందు ఏరియా జెకె ఫైవ్ ఓసి ని నడిపించాలని ఓసీపీలో ప్రస్తుతం పని చేస్తున్న కార్మికులను ఎక్కడికి బదిలీలు చేయకూడదని వారు అన్నారు. ప్రస్తుతం ఇల్లందు ఏరియాలో నడుస్తున్న జేకెఓసి కాలపరిమితి అయిపోయిందని బంద్ చేస్తామని కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. జేకెఓసిలో అపారమైన బొగ్గు నిలువలు ఉన్నాయని, ఇప్పటి వరకు కార్మికుల సమిష్టి కృషితో జేకెఓసికి అనేక అవార్డులు అందుకున్నారని వారు గుర్తుచేశారు. డైరెక్టర్ పీపీ కొప్పుల వెంకటేశ్వర్లు ఇల్లందు పై ప్రత్యేక దృష్టి సారించి జేకెఓసిని నడిపించాలని కార్మికులను బదిలీలు చేయకుండా ఉండాలని కోరగా అందుకు స్పందించిన డైరెక్టర్ పిపి కొప్పుల వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ త్వరలో జేకెఓసి విజిట్ చెసి ఓసిపై నిర్ణయం తీసుకుంటామని, నూతన ఓసి ఎక్స్టెన్షన్ సంబంధించిన పనులు త్వరగతిన పూర్తి చేయడానికి కృషి చేస్తానని, ఓసి నిర్వాసితులకు న్యాయం జరిగే లా చూస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ప్రధాన కార్యదర్శి రాంగోపాల్, బాజిసైదా, సురెందర్ ,రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలలో బోధన సిబ్బంది క్రీడా పోటీలు

### పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్





**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్) –** స్థానిక వ్యవసాయ కళాశాలలో బుధవారం బోధన సిబ్బంది క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా మెజిస్ట్రేట్ తదితరులు పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బోధన సిబ్బంది ఈ వయసులో చాలా ఉత్సాహంగా క్రీడా పోటీలలో చాలా అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమం ద్వారా బోధనా సిబ్బందికి మానసిక ఉల్లాసం పెరుగుతుందని తద్వారా ఆరోగ్యం, నైపుణ్యత మరింత పెరుగుతుందన్నారు. ఇదిలా ఉండగా 4 జోన్స్‌కు సంబంధించి 110 మంది బోధన సిబ్బంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వేణుగోపాలరెడ్డి, డీన్ హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం

### వ్యవసాయ, కార్మిక రంగాలకు అధిక నిధులు కేటాయించాలి

### ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి అధిక నిధులు కేటాయించాలి

### ప్రజలు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు బడ్జెట్లో చేర్చాలి

### కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

### పాల్వంచలో వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన



**పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)–** కేంద్రప్రభుత్వం ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య, మధ్యతరగతి వర్గాలకు, పేదలకు మేలుచేసే బడ్జెట్ కాదని, కేవలం కార్పొరేట్ శక్తులకు, సంపన్నవర్గాల మేలు చేసే బడ్జెట్ మాత్రమేనని వామపక్షాల నాయకులు విమర్శించారు. వామపక్ష పార్టీలు ప్రతిపాదించిన ప్రజల ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను ఆమోదించి బడ్జెట్ ప్రెవేశపెట్టాలని, కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల జాతీయ కమిటీల పిలుపులో భాగంగా బుధవారం సిపిఐ, సిపిఎం, ఎమ్మెల్ పార్టీల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో నిరసన తెలిపారు. కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు, కార్మికులకు వ్యతిరేకమైన బడ్జెట్ను కేంద్రం ప్రవేశపెట్టిందని, విద్య, వైద్యరంగాలని నిర్వీర్యం చేసేవిందంగా బడ్జెట్ ఉందన్నారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలను, పేద వర్గాలను కేంద్రం విస్మరించిందని ఈ బడ్జెట్‌ను మార్చాలన్నదే వామపక్షాల ప్రధాన డిమాండ్ అని అన్నారు. పారిశ్రామిక వేత్తలకు, పెట్టుబడి దారులకు రాయితీలు కల్పిస్తూ పేదాలపై పన్నుల భారం మోపుతున్నారని, కేంద్రంకు వస్తున్న రాబడిలో 97 శాతం పేదల కష్టార్జితమేనని, సంపన్నులు చెల్లించేది కేవలం మోడీ శాతం మాత్రమేనన్నారు. దేశంలో ఉన్న 200 మంది శత కోటీశ్వరులపై నాలుగు శాతం సంపాదపన్ను విధించాలని, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరకు హామీ ఇవ్వాలని, భీమా రంగంలో ఎఫ్డిఐని పూర్తిగా విరమించుకోవాలని, ప్రవేటీకరణకు స్వస్తి చెప్పాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయని,ఉపాధి హామీ పథకాన్ని యాభై శాతం నిధులు,రాష్ట్రాలకు నిధులు పెంచాలని, పెట్రోలియం ఉత్పత్తులపై పన్నులు రద్దు చేయాలని,కార్మికులు, పేదలు, వ్యవసాయం, విద్య, వైద్యం వంటి రంగాలకు కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్రం స్పందించకుంటే వామపక్షాల ఉద్యమాలు ఉదృతిని పెంచుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ప్రజాసంఘాల నాయకులు బండి నాగేశ్వరావు, పద్మజ, అన్నారప్ వేంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, శనగారపు శ్రీనివాసరావు, వై. వెంకటరామయ్య, జకరయ్య, వైఎస్ గిరి, లాల్ సింగ్, కొంగర అప్పారావు, ఖాసిం, బిక్కులల్, ఆదినారాయణ, వేంకటేశ్వర్లు, కృష్ణ, రాము, సిపిఎం ప్రజాసంఘాల నాయకులు దొడ్డ రవి, తులసీరం, సత్యా, రాణి, సోమలింగం, ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు పట్టణంలో టియుసిఐ ఆధ్వర్యంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్‌న్యూస్)–** హమాలీ, రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ నాలుగో రాష్ట్రమసభను జయప్రదం చేయాలని కోరుతూ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) అనుబంధ సంస్థ తెలంగాణ ప్రగతిశీల హమాలి అండ్ రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఇల్లందు పట్టణంలో మోటార్ సైకిల్ భారీ ర్యాలీని నిర్వహించారు. పట్టణంలోని ఎల్లన్న భవనం నుండి ఆమ్ బజార్ మీదుగా జగదాంబ సెంటర్, పాత బస్టాండ్,బుగ్గ వాగు వరకు మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ మోటార్ సైకిల్ ర్యాలీలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబు షావలి, హమాలిస్ కార్యదర్శి బొల్లా సీతారాములు పాల్గొని మాట్లాడుతూ హమాలి రైస్ మిల్ కార్మికులకు సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని, హమాలీ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. యూనియన్, నాలుగవ రాష్ట్ర మహాసభ ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 21న జరుగుతుందని ఈ మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. హమాలీ కార్మికులు దుర్భరమైన జీవితం గడుపుతున్నారన్నారు. కనీస వేతనాలు చట్టబద్ధ హక్కులు వర్తింపచేయటం లేదని, జిసిసి, సివిల్ సప్లై లో అగ్రిమెంట్లు జ రి గి న వ్ప టి కి జీవోలు విడుదల చే య్ ం డ్ ం లేదన్నారు. హమాలీ ఆపరేటర్స్ దినసరి కూలీ గుమస్తాలకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, హమాలీ మిల్ కార్మికులకు సామాజిక భద్రత కింద కనీస పెన్షన్ రూ 6వేలు ఇవ్వాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, కనీస వేతనం రూ 26వేలు ఇచ్చేటట్లు జీవోలు సవరించాలని, పెండింగ్ జీవోలు విడుదల చేయాలని కోరారు. కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్ అమలును నిలిపివేయాన్నారు. మహాసభ విజయవంతానికై జిల్లాలోని హమాలీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని ఆయన హమాలి సోదరులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, హమాలీ యూనియన్ అధ్యక్షులు గట్టు ఎలేందర్, నాయకులు బొల్లి రవి, వంకుడోత్ చందర్, బాలు,మోటం సంపత్,భాజ్య శ్రీను, వారాశ్యాం చంద్రమౌళి పాల్గొన్నారు.

## సేవాలాల్ మార్గంలో నడుద్దాం

### కొత్తగూడెంలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

### ఎమ్మెల్యేలు కూనంనేని, రాందాస్ నాయక్, టీపీసీసీ సభ్యులు నాగా సీతా రాములు, సిపిఐ కార్యదర్శి సాబీర్ పాషా





**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలో నిర్వహించిన బంజారాల ఆరాధ్య దైవం, సంఘ సంస్కర్త సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు హాజరై లంబాడా గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శిగా సంత్ సేవాలాల్ మహారాజ్ నిలిచారని జంతుబలులు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా గిరిజనులను చైతన్య పరిచిన నేత సంత్ సేవాలాల్ మహారాజ్ అని, ఆయన ఆశయాలను సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్తుందన్నారు. త్యాగధనుడైన శ్రీ సేవాలాల్ బంజారాల ఆరాధ్య దైవంగా విశ్వాసాన్ని పొంది, సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ గా పేరుగాంచి, దేశ విదేశాలలోని బంజారాలచే నిత్యం భోగ్ బండారాతో పూజించ బడుతున్నాడ న్నారు. బాల్యం నుండే సేవా భావం కలిగి, శాకాహారిగా, బ్రహ్మచారిగా, సంఘ సంస్కర్తగా, బంజారాలో సంస్కరణకు ఎన్నో బోధనలతో బంజారాలో మనోధైర్యాన్ని పెంచారని, బంజారా జాతి ఉన్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన యుగ పురుషుడిగా పేదరికం, నిరక్షరాస్యత, అనాగరికత కారణంగా లంబాడీ గిరిజనులు చెడు వ్యసనాల్లో కూరుకుపోతున్న రోజుల్లో వారిలో మార్పు తెచ్చేందుకు సేవాలాల్ అలుపెరగకుండా కృషి చశాడన్నారు. భక్తిభావం, సేవాగుణం కలిగిన సేవాలాల్ నస్సహాయకులకు సేవ చేస్తూనే, చెడుమార్గంలో పయనించేవారికి దిశా నిర్దేశం చేస్తూ సమాజహితం కోసం ఎనలేని కృషి చేశాడన్నారు. సేవాలాలను స్ఫూర్తిగా తీసుకొని గిరిజన చట్టాలను నీరుగారుస్తూ హక్కులను లాక్కుంటున్న పాలకులపై తిరగబడితేనే న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు భూక్య శ్రీనివాస్, రమేష్ రాథోడ్, లాలు,గోవిందు, దసురు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# యాసా శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎంపీ జన్మదిన వేడుకలు......

## -ముఖ్య అధితిగా ఏ ఎం సి చైర్మన్ భాగం



కల్లూరు ఫిబ్రవరి19(సూర్య న్యూస్) ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి జన్మదిన వేడుకలు పట్టణ కేంద్రం లో అంబేద్కర్ విగ్రహం వద్ద కల్లూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు యాసా శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి పాల్గొని కేక్ కట్ చేసి ఎంపీ కి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో కోవాలని భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు. ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని భగవంతుని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ,ఏఎంసీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు, నోటి కృష్ణారెడ్డి,వేణుగోపాస్వామి ఆలయ కమిటీ చైర్మన్ దారా రంగ, ఉబ్బన రాంబాబు,రాజబోయిన శ్రీను,తమ్మిశెట్టి దుర్గారావు, పొన్నూరు వెంకటేశ్వరరావు, బైర్ల కాంతారావు,తోట సుబ్బారావు, బాణోత్ పంతులు, తందు రాములు, బుర్రి వీరయ్య, పసుపులేటి శ్రీనివాసరావు, ఆర్ఎంపి కిషోర్, ధరావత్ బాల, మట్టా రామకృష్ణ,బొల్లెపోగు రవి, ఉపేందర్, ఒర్సు గోపీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పక్కా వివరాల కోసం డిజిటల్ సర్వే

## – సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర



మధిర, సూర్య మేజర్ న్యూస్: డిజిటల్ క్రాప్ సర్వేలో భాగంగా బుధవారం మధిర మండలంలో డిజిటల్ పంట నమోదు కార్యక్రమాన్ని మధిర డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ డిజిటల్ క్రాప్ సర్వే పద్ధతి ద్వారా వేసిన పంటలు కచ్చితంగా తెలియడంతో పాటు వాటికి కావాల్సిన ఎరువులను సమకూర్చుకోవడానికి మరియు ముందస్తుగానే కావాల్సిన విత్తనాలను సమకూర్చుకోవడానికి ప్రభుత్వానికి దోహదపడుతుందని వీటితో పాటుగా పంట కొనుగోలు సమయంలో ఎటువంటి అవకతవకలు జరగకుండా రైతులను ఎటువంటి ఇబ్బందులకు గురి చేయకుండా వారి పంటను నేరుగా కొనుగోలు కేంద్రాల యందు తీసుకోవడం జరుగుతుందన్నారు.వ్యవసాయ విస్తరణ అధికారులందరూ పకడ్బందీగా పంట నమోదు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఏ ఈ ఓ లు పంట నమోదు లో ఎటువంటి పొరపాట్లు లేకుండా చేయాలని తద్వారా పంటను అమ్ముకోవడానికి ఇబ్బందులు ఉండవని తెలిపారు. అనంతరం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి లో భాగంగా ఫిజికల్ వెరిఫికేషన్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కనకం సాయిదీక్షిత్ , వ్యవసాయ విస్తరణ అధికారులు అమృత, జిష్ణు మరియు రైతులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్... లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం అందజేశారు. పెనుపల్లి మండలం వీఎం బంజర్ సోమ్లా నాయక్ తండకు చెందిన లక్ష్మణ్ కుమార్తె బి. దివ్య కు ఇంటి వద్ద ముఖ్య మంత్రి సహాయ నిది చెక్కును అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద లకు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, మేకతోట్టి కాంతయ్య, మిట్టపల్లి కిరణ్ కుమార్, గోగినేని రమేష్, వంగా వెంకటేశ్వరరావు, వంగ నిరంజన్ గౌడ్, బుఖ్య ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# కిష్టారం బాధితులను ఆదుకోకపోతే ఊరుకునేది లేదు

## -సింగరేణి పై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కు ఫిర్యాదు చేస్తాం.

## – పొంగులేటి సుధాకర్ రెడ్డి



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: సత్తుపల్లి సింగరేణి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కూల్ హేండిలింగ్ ప్లాంట్,కూల్ స్క్రీనింగ్ ప్లాంట్ వల్ల కిష్టారం,లంకపల్లి, జలగం నగర్,రేజర్ల, ఎన్టీఆర్ కాలనీ,వెంగళరావు నగర్ కాలనీ,చౌదారం ప్రాంతాలు ప్లాంట్ నుంచి బయటికి వచ్చే ధూళి దుమ్ము కాలుష్యం వలన అక్కడి ప్రజలు వ్యాస కోశ సమస్యలతో మరియు చర్మవ్యాధులతో అనారోగ్య పాలై ఇప్పటివరకు దాదాపు 25 మంది వరకు ప్రాణాలు కోల్పోయారని గత పది రోజులుగా నిరసన కార్యక్రమం బాధితులు తెలియజేశారు. బుధవారం సత్తుపల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నిరసన శిబిరానికి వెళ్లి ఆ గ్రామ ప్రజలకు మద్దతు తెలపారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్ మాట్లాడుతూ కిష్టారం గ్రామ ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ద్వారా సురక్షిత ప్రాంతంలో ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.నిరసన శిబిరంలో ఉన్న బాధితుల రోదన వింటుంటే కడుపు తరుక్కుపోతుందని చాలామందికి కిడ్నీలు పాడయ్యాయి గుండె సమస్య అధికంగా అయ్యి బైపాస్ సర్జరీ,స్టంట్లు వేయించుకున్నారని లంగ్ ఇన్ఫెక్షన్స్ విపరీతంగా వచ్చాయి సింగరేణి యాజమాన్యానికి ఎన్నిసార్లు చెప్పినా గాని పెడచెవిన పెట్టి వాళ్ల సమస్యలను అస్సలు పట్టించుకోలేదని వాస్తవానికి ఈ ప్లాంట్ దాదాపు 400 కోట్ల రూపాయలతో కలకత్తా బేసిడ్ కంపెనీకి కాంట్రాక్టు ఇస్తే నాసిరకంగా నిర్మాణం చేపట్టడం వలన 2 సంవత్సరాలకే నెర్రెలు విచ్చి అధిక శాతం లో దుమ్ము ధూళి బయటకు వస్తుందని అన్నారు.ఈ శిబిరం నుంచి జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్సీ శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి కి ఫోన్ ద్వారా సమాచారం అందించగా వెంటనే స్పందించిన సుధాకర్ రెడ్డి సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంతో ఇక్కడి సమస్యను వివరించి వెంటనే అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని రోజు 10,000 మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే ప్లాంటుకు 24 గంటలు 20 మంది అనుభవం ఉన్న టెక్నీషియన్స్ తో పర్యవేక్షణ చేయించి వాటర్ పంపింగ్ చేయించాలి అని చెప్పారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వ సొమ్ము వృధా చేసిన ప్లాంట్ కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని ఈ ప్రాంతంలో 24 గంటలు పనిచేసే వైద్యశాలను సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేయాలని హెల్త్ క్యాంపులు నిర్వహించాలని లక్ష మొక్కలు నాటించాలని కోరారు.స్పందించిన చైర్మన్ బలరాం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.లేనిపక్షంలో సింగరేణి యాజమాన్యంపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో ఫిర్యాదు చేస్తామని సుధాకర్ రెడ్డి హెచ్చరించారు.ఈ సమస్యపై కేంద్ర బొగ్గు గనుల శాఖ మాత్యులు కిషన్ రెడ్డి ని మరియు కేంద్ర కార్మిక పర్యావరణ శాఖ మాత్యులు భూపేంద్ర యాదవ్ ని కలిసి ప్రత్యేకంగా సమస్యను వివరించి బాధితులకు న్యాయం చేపిస్తానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ భాస్కరుని వీరరాజు జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మట్ట ప్రసాద్ మండల సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్ విజయ్ వసంతరావు రెహమతుల్లా శేషగిరి శివ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే బంగారు భవిష్యత్తు

## –డాక్టర్ కాపా మురళీకృష్ణ





వైరాసూర్యమేజర్ న్యూస్::– విద్యతోనే బంగారు భవిష్యత్తు అని పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ అన్నారు వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైరా మండలం ఖానాపురం గ్రామంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వర చౌరవతో దాతలు లయన్స్ సభ్యులు కొణతాలపల్లి వేణు షేక్ లాల్ అహ్మద్ మరి కొంతమంది దాతలు ద్వారా పాఠశాలకు 20,000 రూపాయలు విలువైన వాటర్ కూలర్ ను ప్రారంభించారుఅనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిలారు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పిల్లలకు బంగారు భవిష్యత్తును అందించేది చదువు మాత్రమేనని అది నలుగురు ఉపయోగపడినప్పుడే సార్థకత అవుతుందని ఆయన అన్నారు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే విజయం తప్పక వరిస్తుందని పిల్లలందరూ శ్రద్ధగా ఇష్టపడి చదివి పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకుని రావాలని ఆయన ఆకాంక్షించారు సూ రీ దు కంటే ఎవరు ముందు నిద్రలేచి చదువు తా రో వారి విజయం సాధిస్తారని ఓటమి గురించి ఆలోచించ కుండ గెలుపు పరిగెత్తాలని అన్నారు పిల్లలందరూ గెలుపే లక్ష్యంగా లక్ష్యంగా చదవాలని సూచించారు వైరా మండలంలో అనేక పాఠశాలలకు 25 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాలు అందించామని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఏదైనా సమిష్టి కృషితో ప్రయత్నిస్తే సాధించలేనిది ఏమీ లేదని ఆయన అన్నారు ఖానాపురం ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక శ్రద్ధతో పిల్లలకు విద్యాబోధన నేర్పిస్తున్న ఉపాధ్యాయులను ఆయన అభినందించారు ఈ కార్యక్రమంలో జీవిస్తి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజ్ నాగేశ్వరరావు లయన్స్ క్లబ్ సభ్యులు పులి కృష్ణార్జునరావ్ వై బుచ్చి రామారావు ఉపాధ్యాయులు జరీనా రాము మౌనిక మల్లికార్జునరావు పర్సీన ఎన్మే మైసూర్ స్థానిక గ్రామ పెద్దలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు అనంతరం స్వచ్ఛందంగా పిల్లలకు విద్యాబోధన నేర్పుతున్న ఉపాధ్యాయురాలిని ఘనంగా సన్మానించారు.

# బాలుర హాస్టల్ తనిఖీ చేసిన తహశీల్దార్





బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): మండల కేంద్రంలోని జ్యోతిభా పూలే బాలుర హాస్టల్ ని తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే భోజన మెనూ నాణ్యతను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులకు హాస్టల్లో మౌలిక సదుపాయాలైన మరుగుదొడ్ల సౌకర్యం, నీటి సదుపాయం పరిశుభ్రతను పాటించడం వంటి విషయాలపై ప్రిన్సిపల్ తో చర్చించి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు ఉంటే వైద్య ఆరోగ్య సిబ్బంది సహకరించే విధానాన్ని కూడా తెలుసుకున్నారు. ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, గిర్దావర్ గుగులోతు లక్ష్మణ్, ప్రిన్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# ఉత్తమ ఫలితాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

## -టేకులపల్లి మోడల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ

## - డీఈవో సోమశేఖర శర్మ



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.... జిల్లా విద్యాధికారి సోమశేఖర శర్మ పెనుబల్లి మండలంలోని టేకులపల్లి ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులను అడిగి ప్రశ్నలకు జవాబులు రాబట్టారు. పరీక్షల్లోనూ, పోటీ పరీక్షల్లోనూ మానసికంగా దృఢంగా ప్రిపేర్ కావాలని సూచించారు. పలు సబ్జెక్టులపై విద్యార్థులకు అవగాహన కల్పించి జిల్లా స్థాయిలో పాఠశాలకు పేరు తేవాలని కోరారు. మోడల్ టీచర్స్ మోడల్ విద్యార్థులు అందరికీ ఆదర్శంగా ఉండే విధంగా కార్యక్రమాలను చేయాలని ఉద్బోధించారు.

గతంలో కంటే పాఠశాల ఆవరణ విద్యా ప్రమాణాలు మెరుగయ్యాయని అన్నారు. ఉత్తమ ఫలితాలకు పలు సూచనలు సలహాలు అందించారు. ప్రత్యేక తరగతుల నిర్వహణను శ్రద్ధగా అంకితభావంతో చేయాలని తెలిపారు. టేకులపల్లి మోడల్ స్కూల్ ని అన్ని రంగాల్లో ముందు ఉంచాలని సిబ్బంది కృషి చేయాలని అన్నారు.

# మండలానికో నమూనా ఇందిరమ్మ ఇల్లు....



**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-మేస్త్రీలకు ఇంజనీరింగ్ నిపుణులతో కలెక్టరేట్ లో శిక్షణ అందించేందుకు ఏర్పాట్లు**
**-ఇందిరమ్మ ఇల్లు గృహ మోడల్ నమూనా ఇల్లు నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా మండలానికో నమూనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం తరుణిహాట్ ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇల్లు నిర్మించే స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇళ్ళు నిర్మాణం ప్రతి లబ్దిదారులకు మంచి మంచి భరోసా ఇచ్చే విధంగా ఉండాలని అన్నారు. మండల ప్రజలు ఇక్కడకి వచ్చి నిర్మించిన ఇంటిని పరిశీలించి వారి స్థలాల్లో నిర్మించుకు నేందుకు వీలుగా నమూనా ఇల్లు ఉండాలని తెలిపారు. స్వంత ఇల్లు, ప్రతి పేదవాని కల అని, అది నెరవేరే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు .ఇందిరమ్మ ఇళ్ళు పద్ధతి ప్రకారం నిర్మించేందుకు మేస్త్రీలకు అవసరమైన శిక్షణను ఇంజనీరింగ్ నిపుణులతో అందించే విధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ తనిఖీల సందర్భంగా హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, పీఆర్ ఇఇ వెంకట రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసిల్దారు రాంప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలి

**-దీర్ఘకాలికంగా ఉన్న ఆర్ఎంపీల సమస్యలను పరిష్కరించాలి, -రాష్ట్ర మహాసభలో పాల్గొన్న గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పిట్టల......**








**ఖమ్మం (సూర్య బ్యూరో):**
గత 40 సంవత్సరాలకుపైగా గ్రామీణ వైద్యులకు గుర్తింపు నివ్వాలనే సమస్య పెండింగ్ లో ఉన్నదని దానిని వెంటనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించే దిశగా కృషి చేయాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు కోరారు. మంగళవారం హైదరాబాదు లోని ఇందిరా పార్క్ వద్ద జరిగిన రాష్ట్ర మహాసభలో ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులపై ఐఎం సి, ఐఎంఏ పేరుతో టీములుగా ఏర్పడి కొందరు క్వాలిఫైడ్ డాక్టర్లు దాడులు చేసి కేసులు నమోదు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వెంటనే గ్రామీణ వైద్యులను సమస్యలను పరిష్కరించి ఐఎం సి,ఐఎం ఏ దాడులను నిలిపివేసే విధంగా ప్రభుత్వం త్వరలో చూపి దాడులను నిలిపివేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ వైద్యులకు పారామెడికల్ ద్వారా శిక్షణ,దానికి కావాల్సిన నిధులు విడుదల చేయాలని గ్రామాలలో ప్రాథమిక వైద్యం చేసుకునేందుకు ప్రభుత్వం మంచి సానుకూలంగా వ్యవహరించాలని సూచించారు.

**గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా**

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్న గ్రామీణ వైద్యుల సమస్యలన్నీ తనకు తెలుసునని వారికి తగిన గుర్తింపు వచ్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని త్వరలోనే శుభవార్త వింటారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గ్రామీణ వైద్యులు గుర్తింపుకు సంబంధించిన విధి విధానాలు రూపొందించి శాశ్వత పరిష్కారం చూయించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ మహాసభలో ప్రొఫెసర్ కోదండరాం,జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు రమేష్, ఆర్.ఎం.పి పి.ఎం.పిల అసోసియేషన్ రాష్ట్ర అధ్య క్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ తదితరులు ప్రసంగించారు.రాష్ట్ర మహాసభలో ఖమ్మం జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంక టాచారి,జిల్లా ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్, గరిడేపల్లి వెంకట్రామయ్య, పోలు రాజు, దాసరి శ్రీనివాసరా వు,పెద్ద భాస్కర్,( శీనివాసచారి, మురళి ఉపేందర్ పాల్గొన్నారు.

## ఓబీసీ నగర కార్యవర్గ నియామక పత్రాలు అందించిన పుచ్చకాయల.....



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసినాకర్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం ఓబీసీ నగర ఉపాధ్యక్షులుగా బత్తుల వీరబాబు, దనాల కోట రవి కుమార్, మాదారపు హరినాథ్, 2 టౌన్ అధ్యక్షులుగా కాశిని శ్రీనివాసరావు లుగా నియమింప బడిన వారికి నియామక పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా వీరభద్రం మాట్లాడుతూ రాబోయే కాలం బీసీ లదేనని బీసీలు ఐకమత్యంగా ఉండి చట్ట సభలలో వారికి రావాల్సిన రిజర్వేషన్లు సాధించుకునేదాక పోరాడాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ల పక్షపాతి అని , ప్రభుత్వం బీసీ ల కోసం చేసే కార్యక్రమాలు నూతనంగా ఎన్నికైన బీసీ నాయకులు ప్రతి గడపకు తీసుకెళ్ళాలని కోరారు. నగర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కులగణన కార్యక్రమం యొక్క ప్రాధాన్యత, దాని వల్ల bcలకు ఒనగూరే ప్రయోజనాలను ప్రతిఒక్క బీసీ బిడ్డలకు వివరించాల్సిన బాధ్యత మనపైన ఉన్నదని, దీని పై ప్రతిపక్షాలు చేసే దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు RTA ఖమ్మం జిల్లా డైరెక్టర్ గజ్జెలి వెంకన్న, మైనారిటీ విభాగ నగర అధ్యక్షులు అబ్బాస్ భాయ్,50 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీరెడ్డి రమేష్ ,చింతల వెంకన్న,రాచకొండ పిచ్చయ్య

## పొంగులేటి ఇంట ఎంపీ జన్మదిన వేడుకలు

**-కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి**



**కల్లూరు ఫిబ్రవరి19(సూర్య న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి స్వగ్రామం నారాయణపురం ఖమ్మం ఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగురెడ్డి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఎంపి జన్మదినం ను పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, కొర్లగూడెం సొసైటీ చైర్మన్ కీసర వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ మన ఎంపి రామ సహాయం రఘు రామ రెడ్డి ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరారు. ఖమ్మం జిల్లా ప్రజలు ఆయనను ఆదరించి ఎంపీగా గెలిపించారని జిల్లా అభివృద్ధి కోసం వారు పాటుపడుతున్నారని,ఆయనను ఆదరించిన ప్రజలను ఆయన ఎన్నడూ మర్చిపోడని ప్రజల పక్షాన నిలబడే గొప్ప మహోన్నత వ్యక్తిని కొనియాడారు. మన మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ఇంకా అభివృద్ధి చేయటంలో ముందుంటామని అన్నారు. తనను నమ్ముకున్న తనవారికి ఏ కష్టం వచ్చినా నేనున్నానని భరోసా కల్పించే గొప్ప నాయకుడని, ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు యాసా శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొర్లగూడెం సొసైటీ చైర్మన్ కీసర వెంకటేశ్వర్ రెడ్డి, యూత్ నాయకులు యాస శ్రీకాంత్,నోటి కృష్ణారెడ్డి ,మట్టా రామకృష్ణ, బానోత్ లాల్ సింగ్,ఉబ్బన రాంబాబు,బాలా,తోట సుబ్బారావు,చందునాయక్,బొల్లం ఉపేంద్ర,కిషోర్, పొన్నూరు వెంకటేశ్వరావు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో శాంతిభద్రతలు కాపాడేందుకు సిబ్బంది కృషి చేయాలి!

**-ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా**
**-నేర సమీక్ష సమావేశంలో ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
సంఘ విద్రోహ శక్తుల అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామని ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతి రెడ్డి హెచ్చరించారు. బుధవారం ఖమ్మం రూరల్ సబ్ డివిజన్ నేర సమీక్ష సమావేశం కామేపల్లి పోలీస్ స్టేషన్లో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఏసీపీ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా పై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసులు ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలని సూచించారు. పాత కేసుల్లో పురోగతిని సాధించాలని ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకుంటూ ముందుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చాలా గ్రామాల్లో యువకులు గంజాయి ఇతర మత్తు పదార్థాలను సేవిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పోలీసు అధికారులు జాగ్రత్తగా వ్యవహరిస్తూ అట్టి వారిపై గట్టి నిఘా పెట్టాలని విజ్ఞప్తి చేశారు. పాత నేరస్థుల ఓ కన్నేసి ఉంచాలని నేర కేసుల విషయంలో ఏ చిన్న అవకాశాన్ని కూడా వదలకుండా దర్యాప్తు కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని కేసుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు ఈ సమావేశంలో సింగరేణి, కూసుమంచి, ఖమ్మం రూరల్ ముదిగొండ సీఐ లు తిరుపతిరెడ్డి, సంజీవ్, రాజు, మురళి, కామేపల్లి ఎస్సై సాయి కుమార్ పలువురు ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వడదెబ్బ బారిన పడకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేయాలి.....



**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ప్రతి తహసిల్దార్, మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయాల్లో చలివేంద్రాలు ఏర్పాటు**
**-వడగాల్పుల నష్ట నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు**
**-ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి**
**-వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై టాస్క్ ఫోర్స్ కమిటీతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
వడదెబ్బ బారిన పడకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వడ గాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి వైద్యశాఖ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని, గత సంవత్సరం దాదాపు 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని కలెక్టర్ తెలిపారు. లేబర్ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, డిఆర్డీవో, రెవెన్యూ ఆధ్వర్యంలోఎండ తీవ్రతను ఎదుర్కొనే వల్నరబుల్ ప్రజల వివరాలు సేకరించాలని, అధికంగా ఎండలో పనిచేసే వృత్తుల వారీగా ఆ వివరాలు ఉండాలని కలెక్టర్ తెలిపారు. నిర్మాణ కార్మికులు, రోజువారీ కూలి, ఉపాధి హామీ కూలీలు, పారిశుద్ధ్య కార్మికుల వివరాలు సేకరించాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వడ దెబ్బ తగిలే హై రిస్క్ ఏరియాలు ఎక్కడ ఉన్నాయో గుర్తించాలని అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగే వివిధ పంట కొనుగోలు నేపథ్యంలో రైతులకు, హమాలీ కూలీలకు, అక్కడి సిబ్బందికి వడదెబ్బ తగలకుండా ఏర్పాట్లు ఉండాలని, అవసరమైన టెంట్, త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పనులు జరిగే చోట అవసరమైన నీడ, కూలీలకు త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. నీటి పారుదల శాఖ, పంచాయతీ, వివిధ శాఖల క్రింద జరిగే పనులు దగ్గర కార్మికులకు వడదెబ్బ తగలకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్, ప్రతి తహసిల్దార్, మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే ప్రతి బస్ స్టాప్, రైల్వే స్టేషన్ వద్ద చల్లని త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ రూపొం దించాలని అన్నారు. ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు వడ దెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలని, వీరి వద్ద, పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ అధికారుల వద్ద కూడా ఓఆర్ఎస్ ప్యాకేట్లు ఉండాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. నగరంలో ముఖ్యమైన కూడలీలు, ఆటో స్టాండ్ ల వద్ద చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. నగరంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ మరమ్మతులు పూర్తిచేసి పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ఆర్టీసీ శాఖతో మాట్లాడి బస్ డ్రైవర్లు,



కండక్టర్లకు వడదెబ్బకు గురికాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వడ గాల్పుల వల్ల వచ్చే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వేసవి కాలంలో ప్రతిరోజు నీరు త్రాగడం, గొడుగు తీసుకుని బయటికి రావడం, వేడి గాల్పులు వచ్చే సమయంలో ఇంట్లో ఉండటం వంటి వివిధ అంశాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో తప్పని సరిగా ఫ్యాన్ ఉండేలా చూడాలని, విద్యుత్ సరఫరా లేని అంగన్వాడి భవనాలకు యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మండల స్థాయిలో రెవెన్యూ, పోలీస్, ఆరోగ్య శాఖ అధికారులు సమావేశాలు నిర్వహిస్తూ వడదెబ్బ నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందుబాటులో పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వడదెబ్బ తగిలిన వ్యక్తికి ఎటువంటి ప్రథమ చికిత్స అందించాలి, సమీప ఆసుపత్రికి ఎలా తరలించాలి అనేదానిపై ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిసిపి నరేష్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్, అర్డిఓలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, డిపిఓ ఆశాలత, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. నూరువుద్దీన్, జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి డా. కె. వెంకట నారాయణ, విద్యా శాఖ సిఎమ్ఓ రాజశేఖర్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# పిల్లల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు.....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలి**
**-1098కు వచ్చే ఫోన్ కాల్స్ పూర్తి గోప్యంగా ఉంచాలి**
**-మహిళా ఉద్యోగుల వేధింపుల నివారణ కోసం అంతర్గత కమిటీల ఏర్పాటు**
**-జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ చివరి త్రై మాసిక పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పిల్లల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ చివరి త్రైమాసిక పని తీరుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మండల స్థాయిలో తప్పనిసరిగా చైల్డ్ ప్రొటెక్షన్ సంబంధించి సమావేశాలు జరగాలని, దీనికి సంబంధించి తహసీల్దార్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని తెలిపారు. చిన్న పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, హై స్కూల్ పిల్లలకు సామాజిక మాధ్యమాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిచయం లేని వ్యక్తులతో మాట్లాడకుండా ఉండటం వంటి వివిధ అంశాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. పిల్లలపై జరిగే మానసిక, శారీరక దాడుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలపై సడెన్ గా గీతలు ఉండటం, ఎవరితో కల్వకపోవడం వంటి లక్షణాలు ఉంటే వారు దాడికి గురవడానికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పిల్లల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే విధంగా వాట్సాప్ ద్వారా, గ్రామాల్లో చెత్త సేకరణ సమయంలో తల్లి తండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. 1098 చైల్డ్ లైన్ నెంబర్ కు వచ్చే సమాచారం పూర్తి స్థాయిలో గోప్యంగా ఉంటుందని, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ కు వచ్చే ఫోన్ లు వెంటనే రిసీవ్ చేసుకోవాలని, ఈ హెల్ప్ లైన్ నెంబర్ అందరికి తెలిసేలా చూడాలని



అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ సెంటర్, బస్ స్టాప్ వంటి ప్రభుత్వ భవనాలపై చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ తెలిసేలా పేయింటింగ్స్ వేయాలని అన్నారు. పిల్లలకు సంబంధించి ఎటువంటి సమస్య, దాడులు ఎదుర్కొంటున్న 1098 నెంబర్ కు ఫోన్ చేయవచ్చని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివే విద్యార్థినులు ఫిర్యాదు చేసేందుకు వీలుగా ఒక కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలని, ఆ బాక్స్ ను రెగ్యులర్ గా మానిటర్ చేస్తూ వచ్చే ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. మన చుట్టూ పిల్లలపై జరిగే దాడులు, ఆకృత్యాలు నిరోధించాలి అనే స్పృహ సమాజంలోని ప్రతి ఒక్కరికి రావాలని, మన చుట్టూ పిల్లలు ఎటువంటి దాడులకు గురవుతున్నట్లు అనుమానం వచ్చిన వెంటనే 1098 కు సమాచారం అందించాలని అన్నారు.

అనాథలు, ఒకే పేరెంట్ ఉన్న పిల్లలు 10వ తరగతి చదివిన తర్వాత ఇంటర్, పాలిటెక్నిక్, ఐటిఐ కేంద్రాలలో విద్య కొనసాగించేలా కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. టీసీ జారీ చేసే సమయంలో ఎక్కడ చదివేందుకు జాయిన్ అవుతున్నారో పరిశీలించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో ఎక్కడైనా మద్యం షాప్ ఉంటే నివేదిక అందించాలని, సంబంధిత షాప్ తరలించకపోతే లైసెన్స్ రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం, ప్రైవేటు వర్క్ స్పేస్ లో మహిళా ఉద్యోగుల వేధింపులు నివారణ కోసం అంతర్గత కమిటీలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిసిపి నరేష్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, డి.ఎస్.సి.డి.ఓ. కస్తాల సత్యనారాయణ, ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్, అర్డిఓలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. నూరొద్దీన్, విద్యా శాఖ సీఎంఓ రాజశేఖర్, డిఎంసిడిహెచ్ ఇడబ్ల్యు ఎస్డీ. సమ్రిన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి..

**-విద్యతోనే భవిష్యత్తు బాగుంటుంది.**
**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**
**-జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ**





**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-**
విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం లక్ష్మీదేవి పల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా పాఠశాలలోని పదవ తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృషి, పట్టుదల క్రమశిక్షణతో పదవ తరగతిలో విజయం సాధించి భవిష్యత్తులో ఏం చదవాలి అనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టు కుని తమ పిల్లలు బాగా చదవాలని పాఠశాలలకు పంపుతుంటారని విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా బాగా చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలన్నారు . భవిష్యత్తులో ఏమి చదువుతారని, ఏ గ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివే విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. పరీక్షలకు కొన్ని రోజుల సమయం ఉన్నందున సమయాన్ని వృధా చేయకుండా చదవాలన్నారు. పరీక్ష సమయంలో ఒత్తిడికి గురి కాకుండా ఏదైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులు అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు ప్రతి ఒక్క విద్యార్థి మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 100% ఉత్తీర్ణత కు కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం తొమ్మిదవ తరగతి గదిలో విద్యార్థులతో మమేకమై వారికి మెనూ ప్రకారం భోజనం అందుతుందా, ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెబుతున్నారు అని ఆరా తీశారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టం లో హాజరును ఎలా నమోదు చేస్తున్నారు అని అధికారులు అడిగి, ప్రతిరోజు నమోదు కచ్చితంగా చేయాలని, ఆపార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వంట గదిలో రాళ్ల పొయ్యి మీద వంట వండటానికి గమనించిన కలెక్టర్ రాళ్ళకు బదులు ఐరన్ తో చేసిన పొయ్యిలను ఉపయోగించాలని సూచించారు. పాఠశాల ఆవరణలో నాటిన మొక్కలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది పాఠశాలలో సైన్స్ ల్యాబ్ నిర్మాణం, రెండు బిల్డింగుల మధ్య రేకుల షెడ్డు నిర్మాణం ఆవశ్యకతను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ఎంఈఓ ద్వారా సైన్స్ ల్యాబ్,రేకుల షెడ్డు నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండలరావు, ఎంపీడీవో చలపతి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ సాంబయ్య మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ ఎస్ మిట్టగూడెం పాఠశాలలో ఘనంగా బాలమేళా కార్యక్రమం



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-**
మండలపరిధిలోని మిట్ట గూడెం జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ బాలమేళా 2025 కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి, మిట్ట గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యుడు మీ వీరస్వామి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి కాం ప్లెక్స్ స్థాయిలోనే 15 పాఠశాల నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు .పాఠశాలల వారీగా విద్యా ర్థులు వారి టిఎల్ఎం నమూ నాలను ప్రదర్శించారు. ఈ బాలమేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాది కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి హాజరయ్యారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన టిఎల్ఎం నమూనాలను పరిశీలించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎఫ్ఎల్ఎన్ 2025 బాలమేళా కార్యక్ర్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ బాలమేళా 2025 కార్యక్ర మాన్ని మన జిల్లా ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగింద న్నారు. మారుమూల ప్రాంతమైన అశ్వా పురం మండలంలోని పాఠశాలలు మిగతా మండలాల వారికి ఆదర్శవంతంగా ఉంటు న్నాయని, ఇది గర్విం చదగ్గ విషయమని కొనియాడారు. ఉపా ధ్యాయులు ఈఎఫ్ఎల్ఎం బాలమేళా కార్యక్ర మాన్ని ఇంతే ఘనంగా భవిష్యత్తులో నిర్వహిం చాల న్నారు.ఎఫ్ఎల్ఎన్ బాలమేళా 2025 మిట్ట గూడెం కాంప్లెక్స్ స్థాయి లో ఉత్తమ పాఠశాలగా ఎంపికైన ఎంపియూపిఎస్ జగ్గారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది, విద్యార్థులను అభిన దించారు. అలాగే సబ్జెక్టుల వారిగా ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్స్ నాగ రాజశేఖర్ , సైదులు , సతీష్, కాంప్లెక్స్ స్థాయి లోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 2020 ఆర్టీసీ కార్మికుల సమ్మె నాటి కేసు నేడు ఖమ్మం కోర్టులో కొట్టివేత



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సిపిఐ , సిపిఎం, కాంగ్రెస్ పార్టీల నాయకులపై సి.సి.124/2020 సెక్షన్ కింద కేసు నమోదు చేయడం జరిగింది. ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఐక్య కార్యాచరణ ఆధ్వర్యంలో సుదీర్ఘంగా 55 రోజులు కొనసాగిన సమ్మె ప్రభుత్వం స్పందించని కారణంగా మహిళా కండక్టర్ నీరజా ఖమ్మంలో తన నివాసంలో ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, పార్టీలు అనుబంధ సంఘాల నాయకులు సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చోటాబాబు, తాజుద్దీన్ లతో పాటు ఆర్టీసీ ఉద్యోగ కార్మిక సిబ్బంది మృతి చెందిన నీరజా మృతదేహాన్ని తీసుకొని ఖమ్మం కలెక్టరేట్ (పాత) వద్దకు తీసుకొచ్చి నీరజా కుటుంబానికి ప్రభుత్వం బాధ్యత వహించి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గంటల కొద్ది ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం నాయకులపై అక్రమ కేసులు పెట్టారని నాటి నుండి నేటి వరకు సుధీర్ఘంగా ఐదు సంవత్సరాల పాటు ఖమ్మం పస్ట్ ఎడిషన్ సివిల్ కోర్టులో వాదనలు జరిగాయన్నారు. ఈ కేసుకు సంబంధించి ఓరుగంటి శేషగిరిరావు, ఏడునూతల శ్రీనివాసరావు లు నాయకుల తరుపున తమ వాదనలు వినిపించగా వాదనలు విన్న ఖమ్మం కోర్టు పస్ట్ ఎడిషన్ జర్జి రజని తుది తీర్పు వెల్లడిస్తూ కేసు కొట్టేశారు. ఈ కేసులో బాగం హేమంతరావు, పోతినేని సుదర్శన్, పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, మంద వెంకటేశ్వర్లు, చోటాబాబా, తాజుద్దీన్ లకు సహకరించిన న్యాయవాదులకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు..

# అక్రమ ఇసుక రవాణాను సమర్ధవంతంగా అరికట్టాలి

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**





**కొత్తగూడెం క్రైమ్,సూర్య(మేజర్ న్యూస్)-**
జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు అధికారులందరూ సమర్ధ వంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు చేపడుతున్న చర్యలలో బుధవారం అయన భద్రాచలం, నాగారం(పాల్వంచ) వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లతో పాటు చర్ల మండలంలోని మొగళ్లపల్లి, వీరాపురం, చింతకుంట ఇసుక ర్యాంపులను సందర్శి ంచారు. ఈ సందర్భంగా అక్కడ విధులలో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. ప్రస్తుతం ప్రభుత్వ అనుమతి తో నడుస్తున్న ర్యాంపుల నుండి ఇసుక తరలించే విధానాన్ని పరిశీలించారు.

# బాల మేళా కార్యక్రమంలో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

**- విజేతలకు బహుమతుల ప్రధానం**
**-బాల్యంలోనే మేధోశక్తి పెంచుకోవాలి ఎంఈఓ జుంకీలాల్**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**
మండలంలోని పడమట నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బాల మేళా కార్యక్రమం నిర్వహించారు. బాల మేళా కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి,పడమట నరసాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోత్ జూంకిలాల్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.నర్సాపురం కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు తెలుగు, గణితం, ఇంగ్లీష్ విభాగాల్లో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ధ్రువీకరణ పత్రం, బహుమతులు అందచేసారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తయారుచేసిన టిఎల్ఎం లను ప్రదర్శించారు. కాంప్లెక్స్ పరిధిలోని ఉత్తమ పాఠశాలగా పెద్ద తండా మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ ను ఎంపిక చేసారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్ మాట్లాడుతూ బాలలు విద్యార్థి దశలోనే మేధోశక్తిని పెంపొందించుకోవాలని, తద్వారా తమ బంగారు భవిష్యత్తుకు పునాదులు నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ సెక్రటరీ బి పుల్లారావు,ఆర్పి దేవేందర్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విజయ, అరుణ, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్ రావు, గోపాల్ రావు, బాబురావు, నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి

**- నివాళులు అర్పించిన డాక్టర్ శీలం పాపారావు**





**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
ఖమ్మం నగరంలోని 7వ డివిజన్ ఖానాపురం శివాజీ సెంటర్ నందు చత్రపతి శివాజీ మహారాజ్ సంకల్ప యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమంలో డాక్టర్ శీలం పాపారావు పాల్గొని శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలు వేసి మాట్లాడారు . చిన్నతనంలోనే వెన్నపాలు , ఉగ్గుపాల , పౌరుషం తో కన్న దేశం కోసం పోరాడి , హిందూ ధర్మాన్ని కాపాడి , భరతమాత మొఘలుల లో ఖడ్గం చేత పట్టి , మొఘల్ సామ్రాజ్యపు పునాదుల్ని బద్దలుగొట్టి ఒక మహా సామ్రాజని స్థాపించిన మహనీయుడని కొనియాడారు . ఈ కార్యక్రమంలో వేల్పుల సుధాకర్ , కొమిలి శ్రీనివాస్ రావు , అల్లిక అంజయ్య , శ్యామ్ రాథోడ్ , అంకతి పాపారావు , ఈదుల వీరభద్రం , కృష్ణ నాయక్ , కొమ్ము భాస్కర్ , ఖానాపురం చత్రపతి శివాజీ మహారాజ్ సంకల్ప యూత్ సభ్యులు , ఏబీవీపీ నాయకులు మరియు ఖానాపురం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి జన్మదిన వేడుకలు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో పార్లమెంట్ సభ్యులు రామసాయం రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, బాలసాని లక్ష్మీనారాయణ హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తలతూగాలని, ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని తద్వారా కాంగ్రెస్ పార్టీ పటిష్టత పెరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి,మద్దినేని సూర్యకుమారి,ఎం.పి కార్యాలయ ఇన్చార్జి కొప్పుల చంద్రశేఖర్ ,కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్,యువజన కాంగ్రెస్ అద్యక్షులు యడ్లపల్లి సంతోష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర ,ఆర్.టి. ఏ అఫిషల్ మెంబర్, జిల్లా ఓ.బి.సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న , జిల్లా సేవాదళ్ అద్యక్షులు సయ్యద్ గౌస్ , జిల్లా ఓ .బి.సి. సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ ,ప్రతిభరెడ్డి , పద్మశ్రీ వనజీవి రామయ్య దంపతులు, ఎం.డి.ముస్తఫా , కోసూరి శ్రీనివాస్ , భూక్యా సురేష్ నాయక్,యువజన కాంగ్రెస్ నాయకులు క్రాంతి,నవాజ్, బలుసు లక్ష్మి తదితర నాయకులు పాల్గొన్నారు.

## పొదిల పార్వతి కుటుంబానికి పొంగులేటి ప్రసాద్ రెడ్డి సంతాపం



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి పొదిల పాపారావు భార్య పొదిల పార్వతి ఈ నెల 18న అకాల మరణం చెందగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి బుధవారం పరామర్శించారు. చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్ధించారు. ప్రసాద్ రెడ్డిని చూసి పొదిల పాపారావు కన్నీరు పెట్టుకోగా దగ్గరకు తీసుకుని ఓదార్చారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ హోమ్స్ శ్రీనివాస్ రెడ్డి, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, షేక్ ఇమామ్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మందడపు నాగేశ్వరరావు, తాళ్లూరి రాము, విప్లవ్ , ప్రసాద్ , ఉపేందర్, సమీరా తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**–అగ్రికల్చరల్ కమిషన్ డైరెక్టర్, –రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్** రాష్ట్రంలో నకిలీ మొక్కజొన్న విత్తనాల కలకలం రేగడంతో వెంటనే స్పందించిన రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి తో డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి మొక్కజొన్న విత్తనాలను తనిఖీ చేసి. నివేదిక వచ్చిన వెంటనే బాధ్యులపైచర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దోషులుఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని. నకిలీ విత్తనాల క్రయ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు

## వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**– జిల్లా అధ్యక్షులుగా కోటపాటి రుక్మా రావు,కార్యదర్శిగా నెల్లూరి కోటేశ్వర రావు నియామకం**





**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** టీఎన్జీవోల సంఘం భవనంలో టీఎన్జీవో సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదేన శ్రీనివాస్, వసతి గృహ సంక్షేమ అధికారుల రాష్ట్ర అధ్యక్షులు ఎండి గౌస్ హష్మీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘానికి ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా టీఎన్జీవోస్ అసోసియేటెడ్ ప్రెసిడెంట్ కె.దుర్గాప్ర సాద్ వ్యవహరించారు. ఈ సందర్భంగా జరిగిన వసతి గృహ సంక్షేమ అధికారుల సర్వసభ్య సమావేశంలో 2025-2028 సంవత్సరాలకు గాను ఏకగ్రీవంగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా కోటపాటి రుక్మారావు, కార్యదర్శిగా నెల్లూరి నాగేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులుగా బజ్జూరి వెంకటేశ్వరరావు, ట్రెజ రర్ గా కంభం.తిరుపతిరావు, వైస్ ప్రెసిడెంట్ లు గా కె.వీరభద్రరావు, ఎస్.వెంకట్ రెడ్డి, ఎం.కోమలి, జాయింట్ సెక్రటరీలుగా కె.వెంకటేశ్వ రరావు, ఆర్.నాగరాజు, పి.మాధురి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్. నాగమణి పబ్లిసిటీ సెక్రటరీ జి.వినోద, స్పోర్ట్స్ సెక్రటరీ ఐ.జోస్న , ఆఫీస్ సెక్రటరీ టీ.స్టాలిన్, ఈసీ మెంబర్లుగా జి.వెంకటేశ్వర్లు, ఎం.వెంకటకృష్ణ, పి.కృష్ణ కిరణ్, జై.నరసింహారావు లు ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటపల్లి శ్రీనివాసరావు మాట్లాడు తూ వసతి గృహ సంక్షేమ అధికారులకు సమస్యలు అధికంగా ఉంటాయి కావున మీరందరూ సంఘటితంగా ఉండాలని, సంఘానికి సేవ చేసిన వ్యక్తులకు తప్పకుండా ప్రాధాన్యత ఉంటుందని, ఏ సమస్య ఉన్నా వెంటనే స్పందిస్తూ ఉద్యోగ సమస్యలు పరిష్కారంలో ఫోరం నాయకులు ముందుండాలని, వసతి గృహ సంక్షేమ అధికారులకు సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే టీఎన్జీవోస్ దృష్టికి తీసుకురావాలని సంబంధిత అధికారుల ద్వారా అలాంటి సమస్యలను సరైన రీతిలో పరిష్కరిస్తామని తెలిపారు. టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ వసతి గృహ సంక్షేమ అధికారుల సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని యూనియన్ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనాలని తెలియజేశారు. ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గౌస్ హస్మి మాట్లాడుతూ హాస్టల్స్ కి సంబంధించి డైలీ మెనూ విషయంలో కానీ, డైట్ బిల్లలకు సంబంధించిన విషయాల్లో ఇతర సమస్యల్లో ఎప్పటిక ప్పుడు టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ దృష్టికి తీసుకువెళ్లి వారి సహకారంతో అన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి అతి త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ నాయకులు తాళ్లూరి.శ్రీకాంత్, వై.రమేష్, కరణ్ సింగ్, బి.చంద్రశేఖర్, రాధాకృష్ణ, శ్రీధర్ సింగ్, వై.శ్రీనివాసరావు, అశ్లాం, ఎన్.విజయ, యం.విరన్న, కృష్ణ, హాస్టల్ ఫోరమ్ రాష్ట్ర సెక్రటరీ మాధవ్ గౌడ్, ముజాహిద్, మహేందర్ శ్రీనివాస్, భద్రీ ప్రసాద్ ఖమ్మం జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ,వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ దేవాలయ నిర్మాణానికి "స్థలందానం"

**–దాత యస్ వెంకటకృష్ణ, –సుమారు 700 గజాల స్థలం దానం.**



**వైరాసూర్యమేజర్ న్యూస్:ఱ** వైరా మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ టెంపుల్ సమీపం లో గల పురాతన ముత్యా లమ్మ దేవాలయం నిర్మాణా నికి దాతృత్వంతో వైరా కు చెందిన సూర్యదేవర వెంకట కృష్ణారావు ఆయన సోదరుడు శ్రీమంత్ కలిసి వారి పొలంలోని సుమారు 700 గజాల స్థలంలో ముత్యాలమ్మ దేవాలయ నిర్మాణానికి స్థలాన్ని దానం చేస్తున్నట్టు ప్రకటించారు వారి వెంట సూర్యదేవరనారాయణరావు. కారుకొండ నరేష్ గౌడ్ , బండారి తిరుపతిరావు ఓర్సు శ్రీను మాచర్ల శంకర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు



**వైరా టౌన్ (సూర్య న్యూస్):–** ఖమ్మం జిల్లా లోకసభ సభ్యులు రామస హాయం రఘురామ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం స్థానిక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గరిడేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం జరిగిన సమావేశంలో గరిడేపల్లి కిషోర్ మాట్లాడుతూ రఘురామ్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని,కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామాలలో వివరిస్తూ రాహుల్ గాంధీ ఆశయ సాధనకానుకునంగా ముందుకు వెళ్లాలని, చారిత్రాత్మకమైన బీసీ కులగణన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమైందని కొనియాడారు. ఈ కార్యక్రమంలోయూత్ కాంగ్రెస్ నాయకులు వేముల శ్రీనాథ్,దేవళ్ల సాయికిరణ్,ఎడ్ల జగదీష్, మోర్ శ్రీకాంత్,కన్నెగంటి శ్రీకాంత్,బత్తుల సాయి, కనపర్తి నోవెల్,చల్ల ఉదయ్,దుగ్గిరాల ప్రేమ్,వేముల కార్తీక్,భూక్యా బాలు ,బాణోత్ తేజ,మొరు సాగర్,భానోత్ శ్రీనివాస్,కొమ్ము సాయి,గోపి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగట్టు లింగ మంతుల స్వామి జాతరలో పాల్గొన్న అఖిలభారత యాదవ మహాసభ నాయకులు

**– మేకల మల్లిబాబు యాదవ్ చిలకల వెంకట నరసయ్య**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** సూర్యాపేట జిల్లా దురాజ్ పల్లి గ్రామంలోని పెద్దగట్టు లింగమం తుల స్వామి జాతర కార్యక్ర మంలో ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ దంపతులు కుటుంబ సమేతంగా జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య దంపతులు కుటుంబ సమేతంగా పాల్గొని మొక్కులు చెల్లించారు.. జాతర చైర్మన్ పోలేపల్లి నరసయ్య వారికి ఘనస్వాగతం పలికి జాతర వైభవాన్ని దగ్గరుండి చూపించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో రెండో అతిపెద్ద జాతరైన లింగమంతుల స్వామి జాతర అభివృద్ధి కొరకు ఈ సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు కోట్లు రూపాయలు కేటాయించిందని, కానీ ఈ సంవత్సరం అంచనాలకు మించి జాతరకు భారీ ఎత్తున భక్తులు పాల్గొనడం వలన సౌకర్యాలు పూర్తిస్థాయిలో సరిపోలేదని, మాట ఇస్తే ప్రాణం పోయినా మాట తప్పని యాదవ జాతి కొలుచుకునే లింగమంతుల స్వామి ఆలయాన్ని ప్రభుత్వం శ్రద్ధ పెట్టి ఇంకా అభివృద్ధి చేయాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఐదు రోజులు జరిగే ఈ పెద్ద జాతర కార్యక్రమానికి భారీ ఎత్తున యాదవులు పాల్గొనే అవకాశం ఉందని, దీని రాష్ట్ర ప్రభుత్వం పండుగగా గుర్తించి రెండు రోజులు ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటిం చాలని, వచ్చే ఏడాది జరిగే జాతరకు భారీ ఎత్తున సదుపాయాలు కల్పి ంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో , లోడిగ వెంకన్న, చేతుల నాగేశ్వరరావు మొరిమేకల కోటయ్య, పొదిల భూపతి మేకల నాగేశ్వ రరావు మలుపుల గణేష్, మెరిగల తిరుపతిరావు, మల్లేశం సత్తి వెంకన్న పల్లెబోయిన శ్రీను, పొదిలి సతీష్, తెల్లబోయిన రమణ, పారి నాగేశ్వరరావు, దాసరి వెంకన్న, చెన్ను వెంకటరమణ బొల్లి సైదులు పల్లెబో యిన పుల్లారావు కుటుంబాలతో యాదవులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# నైపుణ్యాభివృద్ధితో ఉపాధిలో మెరుగ్గా రాణించాలి...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-అందించిన తోడ్పాటు అవకాశాలను ఉపయోగించుకొని పదిమందికి ఉపాధి ఇవ్వాలి**
**-అద్భుతమైన రుచితో టీ బాగుంది చెల్లెమ్మ అంటూ కితాబుచ్చిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజలలో నమ్మకం కలిగిస్తూ నాణ్యతను పెంచుతూ వ్యాపారాలను విస్తరించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ లోని తరుణ్ హోట్ సమీపంలోని ఇందిరా మహిళా శక్తి స్త్రీ టీ స్టాల్ ను బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. స్త్రీ టీ స్టాల్ నిర్వహకురాలుతో కలెక్టర్ ముచ్చటించారు. మంచి సెంటర్ లో టీ స్టాల్ పెట్టారు ఏలా నడుస్తుంది, ఇంకా ఏమైనా వ్యాపారం విస్తరించాలని ఉందా.. మేము అండగా ఉంటాం.. ధైర్యంగా ముందు అడుగు వేయాలని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఇక్కడ ఎన్ని రకాల టీ లు అమ్ముతున్నారు. ప్రస్తుత ఉన్న కాలాన్ని అనుగుణంగా ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని నాణ్యతను ఉంచుతూ, నమ్మకాన్ని పెంచుకోవాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధితో స్వంత బలం మీద ఉపాధి పొందడమే కాక పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. టీ స్టాల్ నిర్వహకురాలి కోరిక మేరకు కలెక్టర్ టీ సేవించారు. టీ అద్భుతమైన రుచితో బాగుంది చెల్లెమ్మ అంటూ కలెక్టర్ కితాబు ఇవ్వారు. మహిళలు ఆర్థికంగా బలపడాలనే సంకల్పంతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా స్త్రీ టీ స్టాల్స్, మిల్క్ పార్లర్, పాడి పశువుల యూనిట్ లు, బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ, మైక్రో ఎంటర్ ప్రైజెస్, క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిరంతరం పర్యవేక్షణ చేస్తూ స్త్రీ టీ క్యాంటీన్ మంజూరు చేసి నిర్వాకులకు వ్యాపారంలో తోడుగా అధికారులు ఉంటున్నారని అన్నారు. యూనిట్ కేటాయించాక ఏ మేరకు లాభాలు ఉంటాయనే అంశంతో పాటు వాటి నిర్వహణ, లాభాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. మహిళలు స్వయం ఉపాధి పొందాలనే ఉద్దేశ్యంతో స్త్రీ టీ క్యాంటీన్లు ఖమ్మం బ్యాండ్ ఉండే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం తరపున యూనిట్ గ్రౌండ్ చేసి, స్థల గుర్తింపు, ఏమేం అమ్మాలి, నాణ్యతపై క్షుణ్ణంగా చర్చించి , శిక్షణ ఇప్పించాకే వారికి అర్థిక సహాయం అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

# ఘనంగా కామ్రేడ్ వేదగిరి శ్రీనివాసరావు ఐదవ వర్ధంతి

**-నిబద్ధత కలిగిన ఆదర్శ నేత కామ్రేడ్ వేదగిరి**
**-సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు.**




**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**
నిబద్ధత కలిగిన ఆదర్శ కమ్యూనిస్టు నేత అమరజీవి కామ్రేడ్ వేదగిరి శ్రీనివాసరావు ఆశయాల సాధన కోసం కృషి చేయాలని, సమాజంలో అసమానతలు, దోపిడీ, పేదరికం, కష్టాలు, కన్నీళ్లు ఉన్నంతకాలం వాటికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన నికరంగా నిలబడి పోరాడటానికి కమ్యూనిస్టులు, ఎర్రజెండా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు అన్నారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బోడెపుడి వెంకటేశ్వరరావు భవనంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, మాజీ ఎంపీపీ అమరజీవి కామ్రేడ్ వేదగిరి శ్రీనివాసరావు ఐదవ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి కామ్రేడ్ వేదగిరి శ్రీనివాసరావు చిత్రపటానికి పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ అద్యక్షతన జరిగిన వర్ధంతి సభలో భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు మాట్లాడుతూ ఆదర్శ నేత వేదగిరి శ్రీనివాసరావు అనేక కూలి పోరాటాలు, భూమి పోరాటాలకు నాయకత్వం వహించారని, రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ కార్మికుల సమస్యలపై జరిగిన అనేక పోరాటాలలో ప్రత్యక్షంగా పాల్గొన్నారని కొనియాడారు. వైరా డివిజన్ స్టడీ సర్కిల్ వ్యవస్థాపక కన్వీనర్ గా స్టడీ సర్కిల్ నిర్మాణం, నిర్వహణలో అమరజీవి కామ్రేడ్ వేదగిరి మార్కు మరువలేనిదని, నిత్యం అధ్యాయం ప్రాదాన్యత వివరిస్తూ ముఖ్య కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యావంతులను వ్యక్తిగతంగా కలిసి స్టడీ సర్కిల్ కు హాజరు పరిచేవారని అన్నారు. పార్టీలో అనేక ఆటుపోట్లు ఎదురైనా సందర్భంలో నికరంగా నిలబడి పార్టీ అభివృద్ధికి కృషి చేశారని, రాజకీయాలలో స్వచ్ఛత మిగిలే ఉందన్న విశ్వాసాన్ని ప్రజలకు కల్పిస్తూ కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అంకితభావంతో జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. విలువలు లేని రాజకీయాలు నడుస్తున్న నేటి తరుణంలో నిబద్ధతతో వేదగిరి ఆశయాల సాధన కోసం మనం అందరం ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, వేదగిరి శ్రీనివాసరావు సతీమణి వేదగిరి కళావతి, మచ్చా మణి, గుడిమెట్ల రజిత, బొంతు సమత, పారుపల్లి కృష్ణారావు, పారుపల్లి చంద్రశేఖర్ బాబు, మల్లెంపాటి రామారావు, మల్లేంపాటి ప్రసాదరావు, షేక్ జమాల్ సాహేబ్, హరి వేంకటేశ్వరరావు, గుడిమెట్ల మోహన్ రావు, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, గుమ్మా నరసింహారావు, అనుమోలు రామారావు, కామినేని రవి, తోట కృష్ణవేణి, సంక్రాంతి పురుషోత్తం, బెజవాడ వీరభద్రం, అమరనేని కృష్ణ, రుద్రాక్షుల నరశింహాచారి, వడ్లమూడి మధు, ఓర్పు సీతారాములు, దేవుళ్ళ కృష్ణా, వేల్పుల మైఖేల్, సామినేని నరశింహారావు, పాసంగులపాటి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు కబడ్డీ కిట్ల అందజేత



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్**
: క్రీడాకారులకు బుధవారం కబడ్డీ కిట్ల అందజేశారు. 34వ సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు వెళ్లే బాలికలు , బాలురు జట్టును ప్రకటించిన విషయం తెలిసిందే. జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు తుంబూరు దయాకర్ రెడ్డి ఆదేశాల మేరకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం వద్ద ఎస్ కే ఇమామ్ (టెలిఫోన్ డైరెక్టర్), ఉమ్మినేని కృష్ణ, ఊటుకూర రంజిత్, ప్రసాద్, సుధాకర్, శివ ఆధ్వర్యంలో కబడ్డీ కిట్లను క్రీడాకారులకు అందజేశారు. 34వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు వికారాబాద్ జిల్లాలో ఈ నెల 20వ తారీకు నుండి 23 వరకు జరుగు సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో ఖమ్మం జిల్లా తరపున వారు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. జట్టు వివరాలు ఇలా ఉన్నాయి.బాలికలు జట్టు : బి హనీ, ఎస్.కె నాగ హసీనా, టీ మేఘన, శరణ్య, ఐ కృష్ణవేణి, ఎస్కే రిజ్వాన, వై నికిత, జి శైలజ, బి భావన, ఎస్ కే పర్వీన్, బి భాను, ఎస్ ప్రవీణ బాలురు జట్టు: సాంబశివరావు, బి శరత్, సిహెచ్ ఆనంద్, జి సోను, ఏ నితిన్, యు వెంకటకృష్ణ, బి మనోజ్, జి గణేష్, బిరాఘవ, జి హరి, ఎం శివప్రసాద్, పి వేణు, డి అశోక్, పి వేణు.

# రోగులకు పాలు,పండ్లు పంపిణీ





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య పుట్టిన రోజు సందర్భంగా రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు.మండల కేంద్రంలోని మానసిక దివ్యాంగుల పునారావస కేంద్రంలో మరియు ప్రభుత్వ హస్పి టల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.తొలుత పార్టీ కార్యాల యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సోడేపొంగు ప్రశాంత్,దాసరి ఉదయ్, మాదాసు ఆదాం,కాసాని వెంకటేశ్వర్లు,పగిడికత్తుల శ్రీకాంత్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నాయకులు వెన్నబోయిన శ్రీనివాసరావు,పెద్దపాక వెంకటేశ్వరరావు, కుక్కల సామేల్ పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
చత్రపతి శివాజీ జయంతి వేడుకలను మండల కేంద్రంలో మంగళ వారం బీజెపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బీజెపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ...ధైర్యానిక, దేశ భక్తికి ధీరత్వానికి,దైవ భక్తికి మారుపేరు శివాజీ అని పేర్కొన్నారు.సనాతన ధర్మ పరిరక్షకుడు అన్నారు. ఆయన చూపిన సహాసాలు స్ఫూర్తి కలిగిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భువనాసి దుర్గారావు,సూరేపల్లి జ్ఞానరత్నం,ఎండీ.షర్ఫుద్దీన్, గెల్లా చక్రపాణి,తొగాటి నాగచారీ,కళ్యాణం నాగేశ్వరరావు,కొండా హర్ష, కంటు గోపి,తోళ్ల నాగరాజు, బాజా రామకృష్ణ, కె.వెంకటేశ్వర్లు,జి.గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

**-విహెచ్ పి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**
**-ముఖ్య అధితిగా నంబూరి**



**కల్లూరు, ఫిబ్రవరి19(సూర్య న్యూస్):**
పట్టణంలో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహా రాజ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా బీజేపీ నాయకులు నంబూరి రామలింగేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలో భార్యల కోసం భవనాలు, జ్ఞాపక చిహా న్నలు కట్టించిన రాజులు ఎందరో ఉన్నారు, తల్లి మాట కోసం హైందవ సామ్రాజ్యం స్థాపించింది ఛత్రపతి శివాజీ మహారాజ్ ఒక్కరే అని,17 ఏళ్ల చిరుప్రాయంలోనే యుద్ధం చేసి కోటలను గెలుస్తూ మొఘల్ సామ్ర రాజ్యాన్ని ఎదిరించి వారి దురాగతాలను చరమగీతం పాడి భారతదే శంలో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన "ఛత్రపతి శివాజీ" జయంతి సందర్భంగా హిందూ బంధువులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ మండల అధ్యక్షులు బొడ్డు కృష్ణ, బుర్రి వెంకట్రామయ్య, పుల్లారావు,కృష్ణ, బొల్లం శంకర్, శ్రావణ్, పసుప ులేటి సుబ్బారావు,కృష్టమాచారి, వంగల శ్రీను, రంగు రవి, మాడిశెట్టి విజయ్ భారీ ఎత్తున విశ్వ హిందూ పరిషత్ యువకులు పాల్గొన్నారు.

## ఘనంగాఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పుట్టినరోజు వేడుకలు..



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

కూసుమంచి లో ఎంపీ రామసాయం రఘురాం రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు కేక కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడపాలని ఆకాంక్షించారు. ప్రజా జీవితంలో భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. భీంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో మెజార్టీతో గెలిచిన ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి జిల్లా సమగ్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై పార్లమెంట్ లో గళం విప్పి ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ భీం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామసహాయం వెంకట్ రెడ్డి, సి డి సి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, మాజీ సీడీసీ చైర్మన్ జూకూరి గోపాలరావు,పెంద్ర అంజయ్య, జీవన్ రెడ్డి, లింగారెడ్డి, మాజీ సర్పంచ్ చాట్ల పరశురాం, కనతాల నాగయ్య, తంగెళ్ల చంద్రయ్య, అర్వపల్లి మల్లికార్జున్, అర్వపల్లి జనార్దన్, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం త్రీ టౌన్ / సిఐటియు సభ్యుడు దయ్యాల శ్రీనివాస్ మృతికి నివాళులర్పిస్తున్న సిఐటియు నాయకులు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం త్రీ టౌన్ / సామెల్ టింబర్ డిపో కార్మికుడు సిఐటియు సభ్యుడు యాక్సిడెంట్ తో అకాల మరణం చెందిన దయాల శ్రీనివాస్ రావు భౌతిక్కాయని సిఐటియు రాష్ట్ర నాయకులు నాయకులు యర్రా శ్రీకాంత్, జిల్లా నాయకులు వై విక్రం సందర్శించి పూలమాల లేసి నివాళు లర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ దయ్యాల శ్రీనివాసరావు సామెల్ టింబర్ డిపోలో చాలా యాక్టివ్ గా పనిచేసేవాడని సిఐటియు అంటే చాలా గౌరవంగా ఉండేవాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఇలాంటి సభ్యుడు మృతి చెందడం చాలా బాధాకరమని సందర్భంగా వారు కొనియాడారు భౌతిక్కాయని సదర్శించిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు సిఐటియు ఖమ్మం టౌన్ నాయకులు భూక్య శ్రీనివాసరావు సిఐటియు త్రీ టౌన్ కన్వీనర్ యర్రా మల్లికార్జున్ సామెల్ టింబర్ డిపో యజమాన్యం చిత్తలూరి నరసయ్య సామెల్ టింబర్ డిపో సిఐటియు నాయకులు ఆంటోనీ పల్లి వెంకన్న తదితరులు సదర్శించి నివాళులర్పించారు

# రైతన్న గోడు పట్టించుకునే నాధుడే లేడు

**-వెబ్‌సైట్లో రైతుల భూములు గాయబ్!, -రైతుభరోసా వెబ్‌సైట్లో సర్వే నంబర్ల బ్లాక్.. ఉన్న భూమిలోనూ కోత**

**-భరోసా జమ కాకపోవడంతో ఆరా తీస్తే అసలు విషయం వెల్లడి**

**-ఆందోళనలో రైతులు.. చేతులెత్తేస్తున్న వ్యవసాయ శాఖ , రెవెన్యూ అధికారులు**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని రైతు భరోసా వెబ్‌సైట్‌లో రైతుల భూములు గల్లంతవు తున్నాయి. పెద్ద సంఖ్యలో రైతుల భూముల వివరాలు వెబ్‌సైట్‌లో కనిపించడం లేదు. కొంతమంది రైతులకు సంబంధించిన మొత్తం భూముల వివరాలు కనిపించకపోగా, మరికొందరి భూముల వివరాలు సగం మాత్రమే కనిపిస్తున్నాయి. రైతు భరోసా పంపిణీకి పలు సర్వే నంబర్లను బ్లాక్ చేయడమే ఇందుకు కారణమని వ్యవసాయ శాఖ అధికారులు చెప్తున్నారు. ఈ విధంగా రాష్ట్రవ్యాప్తంగా వందల సర్వే నంబర్లను బ్లాక్ చేయగా లక్షల ఎకరాలు గల్లంతైనట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో సదరు రైతులకు రైతుభరోసా బంద్ అయింది. ఇప్పటివరకు ప్రభుత్వం మూడు ఎకరాల వరకు జమ చేయగా, ఈ జాబితాలో ఉన్న రైతులకు పెట్టుబడి సాయం అందలేదు. తోటి రైతులకు రైతుభరోసా అందగా, తమకు ఎందుకు రాలేదో తెలుసుకునేందుకు వ్యవసాయ శాఖ అధికారుల వద్దకు పరుగులు తీస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి పరిస్థితే నెలకొన్నది.





**రైతుల్లో ఆందోళన.. సమాధానం చెప్పేవారు కరువు**

వెబ్‌సైట్‌లో భూముల వివరాలు తప్పుగా చూపించడంతో తమ భూములు ఏమయ్యాయోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. వాటిని సరి చేసుకునేందుకు అధికారుల వద్దకు పరుగులు తీస్తున్నారు. నిన్న మొన్నటి వరకు ఎలాంటి సమస్యలేని భూములు ఇప్పుడు హఠాత్తుగా కనిపించకపోవడం ఏమిటని నిలదీస్తున్నారు. రైతుల ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోతున్నామని ఒక ఏఈవో ఆవేదన వ్యక్తంచేశారు. ఉన్నతాధికారులు బాగానే ఉన్నారని, కానీ పైన జరిగే తప్పులకు తాము శిక్ష అనుభవిస్తున్నామని వాపోయారు.

**మిర్చికి మద్దతు ధర లేక అల్లాడిపోతున్న రైతులు**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదలు ఓవైపు కరువు మరోవైపు తుఫాన్లు వరదలు అకాల వర్షాలు ఒక్కటేమిటి వర్ష వైపరీత్యాలతో రైతన్న అతలాకుతులమయ్యారు ఇక తెగుళ్లు చీడపీడలు విజయం నుంచి దిగుబడును దిగజారిపోయాయి చివరకు చేతికి వచ్చిన పంట మద్దతు ధర దక్కక విలవిలలాడి పోతున్నారు మిర్చి నుంచి టమోటా వరకు దాన్యం నుండి కంది వరకు ఏ పంట చూసినా మద్దతు ధర లేక పెట్టుబడి ఖర్చులు దక్కక అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు

**సగం మందికే సన్నాల బోనస్..!**

రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు ఇస్తామన్న బోనస్ సూర్యాపేట జిల్లాలో సగం కూడా పూర్తి కాలేదు. అన్ని పంటలకు బోనస్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రచారాల్లో ఊదరగొట్టి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత సన్న ధాన్యానికి మాత్రమే ఇస్తామని నాలుక మడతేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే రుణమాఫీ పూర్తి చేయకపోవడం, రెండు సీజన్లుగా రైతుబంధు ఇవ్వకపోగా సన్నాలకు పూర్తి స్థాయి బోనస్ రాకపోవడంతో రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు

**యాసంగికి యూరియా కరువు**

యాసంగి వరి సాగు రైతులకు భారంగా మారుతోంది. యూరియా కొరతతో రైతులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పక్షంరోజులుగా యూరియా కొరతతో రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. యాసంగికి అవసరమైన యూరియా కోటాకు సంబంధించి ఇప్పటివరకు సగం ఎరువు కూడా రైతులకు సరఫరా చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

## నాయకుడు పై అభిమానం

**-గుండెల పై టాటూ చేయించుకున్న యువకుడు**

**వైరా టౌన్(సూర్య న్యూస్):-**



ప్రస్తుత కాలంలో టాటూ ట్రెండ్ గా మారింది.నాడు పచ్చబొట్టు నేడు టాటూ.. పేరు ఏదైనా జీవితకాలం ఉండే జ్ఞాపకం. టాటూ అంటే యంగ్ స్టర్స్ లో విపరీతమైన క్రేజ్. సెలబ్రిటీల నుంచి సామాన్యుల వరకు డిఫరెంట్ గా కనిపించాలని టాటూస్ డిజైన్ వేయించు కుంటున్నారు.ఇన్నర్ ఫీలింగ్స్ ఆలోచన విధానాన్ని బట్టి తమకు నచ్చిన వారి పేర్లతోపాటు నచ్చిన వ్యక్తులు ఫోటోలు టాటూ గా వేయించుకుంటున్నారు. తాజాగా బుధవారం స్థానిక మున్సిపాలిటీ పరిధిలో ఒకటో వార్డుకు చెందిన కడారి లవ్ కుమార్ అనే యువకుడు తన అభిమాన నాయకుడు వైరా పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ లీడర్ గా తనదైన ముద్ర వేసుకున్న దార్న రాజశేఖర్ ఫోటోను తన గుండెల మీద టాటుగా వేయించుకున్నాడు.దార్న రాజశేఖర్ అన్న అంటే తనకు కొండంత అభిమానమని, అందుకే ఆయన ఫోటోను నా గుండెల మీద టాటుగా వేయించుకున్నానని,ఎప్పటికి అడుగుజాడల్లో నడవడమే నా లక్ష్యమని,ఆయన రాజకీయంగా ఎదిగి మంచి పదవులతో ప్రజలకు మంచి సేవలు అందించాలని కోరుకున్నాడు.

# పెద్ద గట్టు జాతర ఏర్పాట్లు భేష్

**:అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్**

**చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్ కి ఘన సన్మానం**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :-**

సూర్యాపేట జిల్లా పెద్ద(గొల్ల)గట్టు లింగమంతుల స్వామి ఆలయ చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్ ను ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు బుధవారం కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.తొలుత యాదవుల ఆరాధ్య దైవమైన గొల్లగట్టును దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఆలయ ఛైర్మన్ నర్సయ్య యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సహకారంతో పెద్దగట్టు జాతర అంగరంగ వైభవం జరుగుతుందని తెలిపారు.భక్తులకు,ప్రజలకి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చక్కగా చేశారని ఆయన సేవలను కొనియాడారు.అనంతరం అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో యువ యాదవ మహాసభ కూసుమంచి మండల అధ్యక్షుడు చెన్ను వెంకటరమణ యాదవ్, నాయకులు లోడిగ వెంకట రమణ యాదవ్, మొండే వెంకటేష్ యాదవ ్,భారీ సురేష్ యాదవ్, ఎర్రబోయిన వీరభద్రం యాదవ,పల్లేబోయిన శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు గ్రామీణ స్థాయి క్రీడాకారులే... రేపటి అంతర్జాతీయస్థాయి క్రీడాకారులు..

-ప్రముఖ వైద్యురాలు, గైనిక్ సర్జన్ డాక్టర్ గ్రీష్మ..

-ముఖ్య అతిథులకు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికిన నిర్వాహకులు మహమ్మద్, మతీన్.





ఖమ్మం ఫిబ్రవరి 19.::

నేడు గ్రామీణ స్థాయి క్రీడాకారులే రేపటి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులని, భవిష్యత్తులో భారత్ తరపున ఆడే విధంగా కృషి చేస్తూ...ఈ క్రీడల్లో రాణిస్తూ పలు క్రీడాకారులకు ఆదర్శంగా నిలువాలని ప్రముఖ గైనిక్ సర్జన్ డాక్టర్ గ్రీష్మ అన్నారు. బుధవారం ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో రాజీవ్ గాంధీ మెమోరియల్ 17 వ ట్రోఫీ టోర్నమెంట్ లో సింగరేణి, కొత్తగూడెం రూరల్ జట్ల మ్యాచ్ ను టాస్ వేసి, క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలను ఆమె ప్రారంభించారు.గ్రామీణ స్థాయి క్రీడాకారులు తన క్రీడా నైపుణ్యతను చాటుతూ.. భవిష్యత్ లో మన దేశం తరపున ఆడాలని ప్రముఖ వైద్యురాలు గైనిక్ సర్జన్ డాక్టర్ గ్రీష్మ ఆకాంక్షించారు..యువత క్రీడల్లో రాణిస్తూ వారి తల్లిదండ్రులకు, తెలంగాణ రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని, క్రీడల్లో క్రీడాకారులు గాయాలపాలు కాకుండా జాగ్రత్తలు పాటిస్తూ క్రీడాస్ఫూర్తితో ఆడాలని ఆమె కోరారు..తొలుత ముఖ్యఅతిథులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మహమ్మద్ మతీన్, జర్నలిస్ట్ జానిపాషా, సీనియర్ క్రీడాకారిణి అంజలి పుష్పగుచ్ఛ%శీ% అందజేసి స్వాగతం పలికారు. గెలుపొందిన విజేతలకు బాబురావు జ్ఞాపకార్థంగా రూలింగ్ ట్రోఫీ అందజేయ బడుతుందని మతీన్ పేర్కొన్నారు.. తెల%శీ%గాణ జిల్లాల క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో జరిగే టోర్నమెంట్ కు నిర్వాహకులు మహమ్మద్ మతీన్ ను డాక్టర్ గ్రీష్మ ప్రత్యేకంగా అభినందించారు. ఈమేరకు నిర్వాహకులు మతీన్ డాక్టర్ గ్రీష్మ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఈకార్యక్రమంలో క్రీడాకారులు రాజేష్ , భరత్, లింగేష్, రాజా రమేష్, యువ ఏంపైర్లు తదితరులు పాల్గొన్నారు..క్రీడా పోటీల వివరాలు..కిన్నెరసాని పాల్వంచ జట్టుపై..కొత్తగూడెం జట్టు గెలుపు. టాస్ గెలిచిన కిన్నెరసాని పాల్వంచ టీమ్ తొలుత బ్యాటింగ్ చేసి 16 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 130 పరుగులు చేశారు కెప్టెన్ గా బాధ్యతలు వ్యవహరించిన భైరవ్ సర్కార్ 20 బంతుల్లో 35 పరుగులు చేశారు.తరువాత బ్యాటింగ్ చేసిన కొత్తగూడెం రూరల్ జట్టు 14 ఓవర్లలో 133 పరుగులు చేసి విజయాన్ని సాధించారు.బెస్ట్ బౌలర్ గా నిలిచిన అశోక్ 4 ఓవర్లలో 26 పరుగులు ఇచ్చి 5 వికెట్లు తీసుకున్నారు.స్టార్ పెర్ఫోమేర్ నవీన్ 20 బంతుల్లో 4 ఫోర్లు 1 సిక్స్ తో 29 పరుగులు చేశారు. శ్రీనివాస్ 24 బంతుల్లో 29 పరుగులు చేశారు

# నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఖమ్మం బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ విజయవంతం

-యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలి - డి.వై.ఎస్.ఓ సునీల్ రెడ్డి







ఖమ్మం (సూర్య బ్యూరో):

ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం నందు నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ నిర్వహణలో ఖమ్మం బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి టి.సునీల్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు . ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ ఆటలు శారీరక మానసిక ఆరోగ్యానికి మంచిదని , ప్రతి రోజూ ఏదో ఒక ఆట ఆడుతూ ఉంటే ఉత్సాహంగా ఉంటారని, యువత సోషల్ మీడియా , మొబైల్స్ కి దూరంగా ఉండి మైదానం కి దగ్గరగా ఉంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు అన్నారు . చదువుతో పాటు ఆటలు కూడా యువతకు చాలా ముఖ్యమని వివరించారు . నెహ్రూ యువకేంద్ర మరియు తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు . ఖమ్మం బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ నందు గెలుపొందినవారికి విశిష్ట అతిథి స్పోర్ట్స్ అథారిటీ మేనేజర్ ఉదయ్ కుమార్ , ఆత్మీయ అతిథి నెహ్రూ యువ కేంద్ర అకౌంట్ ఆఫీసర్ కమరతపు భాను చందర్ , కోచ్ అక్బర్ బహుమతులు అందించారు . ఈ సందర్భంగా మేనేజర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఆటల్లో గెలుపు ఓటములు సహజమని ఓడిన మళ్ళీ గెలుపు కోసం ప్రయత్నించడం వల్ల తప్పకుండా గెలుస్తారని , మంచి ప్రణాళిక శిక్షణ ఉంటే గెలుపు కచ్చితంగా మీ వెంట ఉంటుందని అన్నారు . ఈ సందర్భంగా బహుమతులు గెలుపొందిన వారికి శుభాకాంక్షలు తెలియచేశారు . ఈ కార్యక్రమంలో పి.డి లు మనోహర్ , యూనిస్ , తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ చైర్మన్ కోడిరెక్క ఉమా శంకర్ , ఉపాధ్యక్షులు లింగనబోయినా సతీష్ , కార్యదర్శి సారిక ఉపేందర్ , కోశాధికారి అవులూరి సౌమ్య , సభ్యులు నెమలికొండ వంశీ , కాశిమల్ల శ్రీనివాస్ , రాజేష్ తదితరులు పాల్గొన్నారు . ఖమ్మం రన్నింగ్ మహిళా విభాగం పొల్ల నవ్య ( విట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ , ఖమ్మం) , పురుషుల విభాగం బి.నాగరాజు (గాయత్రీ డిగ్రీ కళాశాల , ఖమ్మం) , షటిల్ మహిళా విభాగం ఎస్.నందిని ( జాగృతి యువతి మండలి , ఖమ్మం ) , పురుషుల విభాగంనెమలికొండ సంతోష్ ( గాయత్రి డిగ్రీ కళాశాల, ఖమ్మం) .

# బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం



ఖమ్మం (సూర్య బ్యూరో):

ఈ విస్తృత స్థాయి సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు పార్టీ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రస్తుత మరియు మాజీ ఎంపీలు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డిసిసిబి, డిసిఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు హాజరయ్యారు.

# ఎంపీ క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసిన వీల్ చైర్ క్రికెటర్లు



ఖమ్మం (సూర్య బ్యూరో):

పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా తెలంగాణ వీల్ చైర్ క్రికెట్ అసోసియేషన్ క్రీడాకారులు.. బుధవారం సాయంత్రం నగరంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎంపీ గారిపై అభిమానంతో ఇక్కడిదాకా వచ్చి కేక్ కట్ చేయడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వీల్ చైర్ క్రికెట్ క్రీడాకారులు షేక్ సమీరుద్దీన్, బి.రాము, జె.సురేష్, సిహెచ్. శ్రీను, కాంగ్రెస్ నాయకులు పాపా నాయక్, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఎస్సీ సెల్ మండల బాధ్యులు ఆరె%శీ%పుల రామయ్య పాల్గొన్నారు

# చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయా సాధనకే కృషి చేస్తా



ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి రోజు నే నా పుట్టినరోజు రావడం వేడుకలను జరుపు కోవడం చాలా సంతోషకరంగా ఉందని భాజపా కిషన్ మోర్చా డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ చావా కిరణ్ అన్నారు . చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయా సాధనకే కృషి చేస్తూ ఆయన ఎన్నుకున్న మార్గంలో నడుస్తూ భారతమాత గౌరవానికి కాపాడుతూ స్ఫూర్తిదాయకంగా ఉంటానన్నారు . ఈ సందర్భంగా బర్త్డే శుభాకాంక్షలు చెప్పిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు బేతి సుభాష్ రెడ్డి , సన్నే ఉదయ్ ప్రతాప్ , శీలం పాపారావు , అల్లిక అంజయ్య , జిల్లా నాయకులు సరస్వతి , శేఖర్ , వీరభద్రం , సుధాకర్ , రాజేష్ గుప్తా , కిరణ్ , ప్రసాద్ , వీరాస్వామి , వెంకట్ , శివ , రిగాన్ , శ్రీకృష్ణ , సతీష్ , టౌన్ నాయకులు శ్యామ్ , రాము , ఖాదర్ , జగదీశ్ , ఫణికుమారి , మాధురి , నాగమణి , స్వర్ణ , పాపారావు , సాయిరాం , శంకర్ , మణికంఠ , రామారావు , శ్రీను తదితరులు పాల్గొన్నారు .

# అహింసా సిద్ధాంత ఆచరణలో చూపిన మహోన్నతుడు సేవాలాల్

-సింగరేణి గ్రామంలో ఘనంగా సేవాలాల్ జయంతి



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి (కారేపల్లి ఫిబ్రవరి 19) అహింసా సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిన ఆచరణవాది సంతు సేవాలాల్ మహారాజ్ అని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. బుధవారం కారేపల్లిలో సంతు సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి బోగ్ బండారో నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవాలాల్ జయంతిని ప్రభుత్వం సెలవుగా ప్రకటించి అధికారికంగా నిర్వహించటం హర్షనీయమన్నారు. జాతిని ఐక్యం చేసి హక్కులకోసం పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు సేవాలాల్ అని అన్నారు. ఆయన చూపిన మార్గం అనుసరనీయం, ఆచరనీయమన్నారు. అంతకు ముందు సేవాలాల్ వేడుకవద్దకు గిరిజనులు సంప్రదాయ నృత్యాలతో ఊరేగింపుగా చేరుకున్నారు. బంజార సంప్రదాయ నృత్యం గ్రామస్తులను ఆకట్టుకుంది. ఈకార్యక్రమంలో లైవ్ రాష్ట్ర అధ్యక్షులు రాజ్‌కుమార్ జాదవ్, సేవాలాల్ కమిటీ అధ్యక్షులు బానోత్ హీరాలాల్, లైవ్ భద్రాద్రి జోనల్ ఇంచార్జ్ బానోత్ బాలునాయక్, బానోత్ దేవ్లానాయక్, గుగులోత్ శ్రీను, దారావత్ భద్రునాయక్, బానోత్ రూప్లానాయక్, వాంకుడోత్ గోపాల్, గుగులోత్ భీముడు, కేలోత్ రాములు, అజ్మీర నరేష్, భూక్యా శివ, వాంకుడోత్ గాంధీ, అజ్మీర ఈర్యానాయక్, బానోత్ రాములు, వాంకుడోత్ గాంధీ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.1.50 కోట్లతో శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ నిర్మాణం






**మార్చి 9న ప్రారంభ దిశగా పనులు**

**ప్రవాస భారతీయ దాతల లక్షల్లో విరాళం**

**ఆ గ్రామమంతా కనుల పండుగ**

**ప్రజల చిరకాల కోరిక నెరవేరుతుందిలా....**

**మొండికుంట ఆడపడుచులు రూ.20 లక్షల విరాళం**



**అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)–** పుట్టి పెరిగిన ఊరి మీద ఉన్న మమకారమో... లేదా అక్కడి ప్రజలతో ఉన్న సత్సంబంధాలో– లేదా అప్యాయతలు, అనురాగాలు, గుర్తుకొచ్చాయో.. ఏంటో ఏకంగా కోటిన్నర వ్యయంతో కూడుకున్న శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు ఎన్నారై ప్రవాస భారతీయులు , మరియు స్థానిక దాతలు సొంత అన్నదమ్ములు, తోబుట్టువులు కూడా ఒకరంటే ఒకరికి పడని ఈ రోజుల్లో– ఆస్తిపాస్తుల కోసం ప్రాణాలు సైతం లెక్క చేయని దుర్మార్గపు సమాజంలో ఇలాంటి ప్రవాస భారతీయులు కూడా ఉన్నారంటే సమాజానికి స్ఫూర్తిదాయకమే. ఏ దేశమేగినా ఎందుకు కాలిడిన పొగడరా నీ తల్లి భూమి భారతిని అంటూ, కవి శ్రీశ్రీ రాసిన కావ్యాలను తాను జన్మనిచ్చిన గ్రామానికి ఆలయ నిర్మాణం కోసం లక్షల్లో వేలం అందజేసిన ఎన్నారై, తెలంగాణ ఆడపడుచులు. మొండికుంట గ్రామంలో గత ఆరు దశాబ్దాలుగా ఈ గ్రామంలో గుడి లేకపోవడం పక్కా ప్రాంతాలకు పట్టణలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ఈ గ్రామంలో ఆలయ నిర్మాణం చేపట్టాలని దృఢ సంకల్పంతో ఆలయ కమిటీ ఏర్పాటుచేసి నిధులు సేకరించి అనతి కాలంలో గుడి నిర్మాణం చేపట్టి స్థాని కంగా చుట్టుపక్కల గ్రామాల్లో విరాళాలు సేకరించి చురుకుగా పనులు కొనసాగిస్తున్న తరుణంలో నిర్మాణానికి సరి అయిన నిధులు లేక కమిటీ వారు కొనసాగిస్తున్న నిధుల సేకరణలో పాటు వారి ఆలోచనలను ఆచరణ పెట్టడానికి తగిన సహకారం అందుకుపోవడంతో దాతల కోసం ఎదురు చూశారు. మేమున్నాము అధైర్య పడకండి గుడి నిర్మాణం వేగంగా కొనసాగించండంటూ ముందుకు వచ్చిన ఎన్ఆర్ ఐ తెలంగాణ ఆడపడుచులు. గుడి నిర్మాణాన్ని చారిత్రాత్మకంగా నిర్మించాలని కలలు కన్నా ఆలయ కమిటీ కల నెరవేర్చటానికి ఈ గ్రామంలో జన్మించి ఉన్నత చదువులు చదువుకొని అమెరికాలో స్థిరవడిన కందిమల్ల రాఘవరెడ్డి, జానకమ్మ దంపతుల కుమారుడు సత్యనారాయణ రెడ్డి, తొలుత రూ. 15లక్షలు విరాళం అందజేశారు. విదేశాల నుండి తిరిగి స్వదేశానికి వచ్చి గ్రామంలో నిర్మాణాలను వరిశీలించి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణాన్ని ఆయన చూసిన వెంటనే మరో రూ. 15లక్షలను ప్రకటించారు.

**జాలె సుధాకర్ రెడ్డి ఎన్నారై రూ.10లక్షలు :**

అదే గ్రామానికి చెందిన దివంగత జాలె నల్సరెడ్డి, నరసమ్మ దంపతుల ప్రథమ పుత్ర రత్నమైన సుధాకర్ రెడ్డి తాను జన్మించిన గ్రామంలో సహకారం అందించాలని ఆలయ నిర్మాణానికి రూ. 10లక్షలను విరాళంగా అందించారు. కాగా, ఆ ఊరి ఆడ పడుచులైన శ్రీలత చంద్రకళ తరపున (రూ. 21 లక్షలు) మొదట రూ 1 లక్ష 20 వేలు విరాళం ఇచ్చిన గంగిరెడ్డి రాజమోహన్ రెడ్డి శ్రీలత దంపతులు,గుడి నిర్మాణం అంతా ఒక ఎత్తు అయితే ఆలయంలో నిత్యం పూజలు జరిపించి పూజారిని ఏర్పాటు చేయాలంటే , తిప్పారెడ్డి పిచ్చిరెడ్డి, సుజాత దంపతుల కుమార్తె గంగిరెడ్డి శ్రీలత, రాజమోహన్ రెడ్డి రూ10 లక్షలు విరాళంగా అందజేశారు, అదే గ్రామానికి చెందిన కందాల వెంకటరెడ్డి, రాములమ్మ దంపతులకు కుమార్తె మొత్తం చంద్రకళ, లచ్చిరెడ్డి రూ 5 లక్షలను ఆలయ కమిటీకి అందజేశారు. తాను జన్మించిన గ్రామానికి సార్థకతతో ఏదో ఒకటి చేయాలని వారి తవస, ఆరాటం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణా రూపంలో లక్షల్లో విరాళాలు ఇవ్వడం ప్రశంసనీయం.

**ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన మర్రి మల్లారెడ్డి, తిప్పారెడ్డి విజయ భాస్కర్ రెడ్డి**

ఆలయ నిర్మాణాని కి సహకరించి విరాళాలు అందజేసిన వారికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన మర్రి మల్లారెడ్డి, తిప్పారెడ్డి విజయ భాస్కర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,ఆలయ కమిటీ సభ్యులు. నిర్మాణానికి దాతలు ఎవరైనా ఉంటే మరింత ముందుకు వచ్చి సహకరించాలని వారు తెలియజేశారు.

# పేటలో ఎంపి జన్మదిన వేడుకలు



**అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)–** మండల కేంద్రం అశ్వారావుపేటలో ఉభయ ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి పుట్టిన రోజు వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రంల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి పలువురికి అందజేసి ఎంపికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు, చిన్నంశెట్టి సత్యనారాయణ, శ్రీను, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి బిసి అండ్ ఓబిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర్లకు ఘన సన్మానం



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి బీసీ అండ్ ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్పొరేట్ సెంట్రల్ కమిటీ, సెక్రటేడ్ స్టాఫ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు ఏ. నాగేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ ఎమ్. రమేష్ ఆధ్వర్యంలో సింగరేణి ప్రాజెక్ట్ ప్లానింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బివి రావు, కూసాన వీరభద్రం , కాపుకృష్ణ, పితాంబరం, నాగేశ్వరరావు, జైహింద్ సెక్రటరీ కేవీ ప్రకాష్, చీఫ్ లైసెన్స్ ఆఫీసర్ హరిశంకర్, అధికారులు మల్లేశం, శ్రీనాథ్, శ్రీనివాస్, కిరణ్, బాలకృష్ణ, శ్రీనివాస్ , వెంకటస్వామి, ప్రియాంక, నిషా తదితరులు పాల్గొన్నారు.

# బీజెపి టేకులపల్లి మండల నూతన కమిటీ ఎన్నిక



**టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్)–** మండల భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయి కమిటీ ఎన్నిక బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల జిల్లా నాయకులు బాలాజీ నాయక్, అధ్యక్షుడు తేజావత్ శంభు నాయక్, ప్రధాన కార్యదర్శి బాదావత్ సురేష్, గిరిజన మండల అధ్యక్షుడు బానోతు లక్పతి నాయక్, యువ మోర్చా మండల అధ్యక్షుడు బానోతు వినోద్ కుమార్, ఓబిసి మోర్చ మండల అధ్యక్షుడు కానువాల జమాల్, అన్వేష్,తదితరులు కమిటీలో ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక ,ప్రజావ్యతిరేక బడ్జెట్ ను వ్యతిరేకించండి

**ఇల్లందులో వామపక్షాల విజ్ఞప్తి**



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –** ఈ నెల 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కార్మిక,ప్రజావ్యతిరేక బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ వామపక్షాల పిలుపుమేరకు బుధవారం కొత్త బస్టాండ్ సెంటర్లో నిరసన తెలిపారు. సిపిఐ(ఎం–ఎల్) న్యూడెమొక్రసీ ఇల్లెందు పట్టణ కార్యదర్శి ఎండి. రాసుద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎస్ఏ. అబ్దుల్ నబీ, సిపిఐ ఇల్లందు పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య,సిపిఐ (ఎం–ఎల్)న్యూడెమొక్రసీ జిల్లా నాయకులు మోకాళ్ళ రమేష్,సిపిఐ (ఎం–ఎల్)మాస్ లైన్ జిల్లా నాయకులు నాయిని రాజు,సిపిఐ (ఎం–ఎల్)న్యూడెమొక్రసీ(చంద్రన్న వర్గం) ఇల్లందు సబ్ డివిజన్ కార్యదర్శి బి.రామ్ సింగ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి నిధులు రాబట్టుకోవడంలో విఫలమయ్యారనివారు దుయ్యబట్టారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు.ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని,సబ్సిడీలు పెంచాలని,రాష్ట్రాలకు నిధులు బదిలీ పెంచాలని డిమాండ్ చేశారు.భీమా రంగంలో 100% ఎఫ్డిఐ ఉపసంహరించుకోవాలని, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.గత 11ఏళ్లుగా తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్షతను కొనసాగిస్తూనే ఉందని,విభజన చట్టంలోని హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. యూనివర్సిటీల నిర్మాణం కాలేదని , తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ఏటా 450 కోట్లు ఇస్తామని హామీల అమలుకు బడ్జెట్లో మొండి చేయి చూపించిందని విమర్శించారు.ఇప్పటికైనా ఈ బడ్జెట్ను ఉపసంహరించుకొని కార్మిక, పేద ప్రజల, రైతాంగ, అనుకూలంగా బడ్జెట్ ను రూపొందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చంద్రకళ,మంచాల వెంకటేశ్వర్లు,సిపిఎం నాయకులు ఆలేటి కిరణ్,తాళ్లూరి కృష్ణసిపిఐ(ఎం–ఎల్)న్యూ డెమొక్రసీ నాయకులు రాజు లోథ్, మండల వెంకన్న, సిపిఐ(ఎం–ఎల్)మాస్ లైన్ నాయకులు అజ్మీర బిచ్చ,ఎస్.కె. యాకూబ్ షావలి,సిపిఐ(ఎం–ఎల్) న్యూడెమొక్రసీ (చంద్రన్న వర్గం)నాయకులు బి. ఎన్ కాంతారావు, ఏ.సాంబ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పై వామపక్షాల నిరసన



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్పొరేట్ అనుకూలంగా,కార్మిక, కర్షక,పేద ప్రజల వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ టేకులపల్లి మండల కేంద్రంలో వామపక్షాలు బుధవారం నిరసన తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు ,సిపిఐ మండల కార్యదర్శి గూగులోత్. రామచందర్ ,చంద్రన్న వర్గం నాయకులు బానోతు ఊక్లా ,మాస్ లైన్ మండల నాయకులు జరుపుల సుందర్ లుమాట్లాడారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని, భీమా రంగంలో 100% ఎఫ్డిఐ. ఉపసంహరించుకోవాలని, ఉపాధి హామీ పథకం నకు 50% నిధులు కేటాయింపులు పెంచి, పట్టణాలకు వర్తింపజేయాలని, వైద్య,విద్యా రంగాలకు జిడిపి 3 శాతం చొప్పున కేటాయించాలని, ఎస్టి, ఎస్సి.రంగాలకు, మహిళ,శిశుసంక్షేమ కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు.కార్పొరేట్ పెట్టుబడుదారులకు అనుకూలంగా, కార్మిక వర్గానికి, ప్రజలకు వ్యతిరేకమైన, కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు, వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు హర్జ ,గుగులోత్ రామచందర్, డి ప్రసాద్, నోముల భానుచందర్ ,తోటకూరి సతీష్ ,భూక్య నర్సింగ్, ఏనుటి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ కార్మికులకు కనీస వేతనాలు అమలు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** కోయగుడెం ఓసిపిలోపనిచేస్తున్న నర్సరీ కార్మికులకు కనీస వేతనాల అములకు సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఏఐటియుసి నాయకులు తెలిపారు. బుధవారం ఓపెన్ క్యాస్ట్ లో జరిగిన సమావేశంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు మాట్లాడారు.గతంలో సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేసిన 18 రోజుల సమ్మె ఎగ్రిమెంట్ లో భాగంగా గుర్తింపు సంఘం ఏఐటియుసి కృషి ఫలితంగా సింగరేణి వ్యాప్తంగా నర్సరీ కార్మికులకు మార్చి 1వ తేదీ నుండి కనీస వేతనాలు అమలు, సీఎం పిఎఫ్, బోనస్, బ్యాంకు జీతాలు అమలు చేయడానికి సింగరేణి యాజమాన్యం సర్కులర్ విడుదల చేసిందని తెలిపారు. ఈసమావేశంలో ట్రేడ్స్మెన్ కమిటీ నాయకులు జిఎ శ్రీనివాస్, నర్సరీ కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీదేవి సడాలమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే పాయం

### ఆదివాసి సాంప్రదాయాలతో స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు





**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని పినపాక గ్రామంలో సంక వారి కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న శ్రీ దేవి సడాలమ్మ తల్లి జాతర మహోత్సవం వైభవంగా నిర్వహించబడుతుంది. ఈ వం ెహూ త్ స వా ని కి ముఖ్యఅతిథిగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విచ్చేసి శ్రీ దేవి సడాలమ్మ తల్లి ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ దేవి సడాలమ్మ తల్లి గద్దెలకు కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పినపాక గ్రామంలో సంక వారి కుటుంబ సభ్యులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే శ్రీ దేవి సడాలమ్మ తల్లి జాతరలో పాల్గొని సడాలమ్మా తల్లిని దర్శించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. శ్రీ దేవి సడాలమ్మా తల్లి దీవెనలు పినపాక నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా కలిగి ఉండాలని సడాలమ్మా తల్లిని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథ, పినపాక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు,కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, ఆదివాసి పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## సృష్టిలోని గొప్పదనం అన్న ప్రసాదం

### టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు





**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)–** సృష్టిలోని గొప్పదనం అన్న ప్రసాదమని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పేర్కొన్నారు. విజయ విఘ్నేశ్వర దేవాలయం కమిటీ సభ్యులు ప్రతి బుదవారం చేస్తున్న అన్నదానం కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మానవ జన్మ మహా గొప్పదని, అందులో భక్తి మార్గం చాలా గొప్పదని,మన సంపాదనలో కొంతైనా భక్తి మార్గం అన్న ప్రసాదం లాంటి కార్యక్రమాలు చేయాలన్నారు. భగవంతుడికి నచ్చేది ఒకటేనని భక్తులకు అన్న ప్రసాదం, పేదలకు అన్నదానం వస్త్ర దానం ఎంతో అవసరం మనకు తోచిన విధంగా చేయాలన్నారు. దీని ద్వారా మన కుటుంబాన్ని మన రక్తసంబంధీకులను స్నేహితులను శ్రేయోభిలాషులను దేవుడి దీవిస్తూ ఆశీర్వాదం పొందుతామన్నారు. కమిటీ సభ్యులు అయిత ప్రకాష్ విజయలక్ష్మి దంపతుల 41 వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకోని వారిని సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో పల్లపోతు వాసు, అనూప్ ఖండేల్ వాల్,సంకా శ్రీనివాసరావు, రాము, జీవీ, బోగా నారాయణ, శ్రీనివాసరావు, బొడ్ల మహేష్, నగేష్, బిక్షం, బొబ్బాల వెంకట్ యాదవ్, వీరబాబు,గణేష్, విజయ విగ్నేశ్వర దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో కుంటుపడుతున్న విద్యార్థులు చదువు







### ఉపాధ్యాయులపై ఐటిడిఏ పిఓ బి.రాహుల్ ఆగ్రహం

**దమ్మపేట,సూర్య (మేజర్న్యూస్) –** గిరిజన విద్యార్థుల చదువు కోసం విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలను వెచ్చించి చదువులు నిర్వహిస్తుంటే విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు కనీస అక్షరాలు రాయడం నేర్పించడంలో నిర్లక్ష్యం వహిస్తూ విఫలం అవుతున్నారని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ రాహుల్ ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని కోడిశెల గూడెం గ్రామంలో ఉన్న పాఠశాలకు ఆయన బుధవారం ఆకస్మికంగా సందర్శించి విద్యార్థుల చదువులను పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న పిల్లల చేత బోర్డుపై అక్షరమాల, అధికారుల పేర్లు రాయాలని పిఓబి రాహుల్ సూచించడంతో పిల్లలు కనీసం పేర్లు కూడా రాయలేని స్థితిలో ఉండటం గమనించి పిల్లలకు అక్షరాలు కూడా నేర్పకుండా ఏమి చేస్తున్నారని ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉపాధ్యాయుల పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు ఈ క్రమంలోనే పిల్లల చదువులలో ప్రథమం అయినటువంటి బాలశిక్ష పుస్తకంలోని పాఠ్యాంశాలను పిల్లలు చదవకపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులపై శాఖపరమైన చర్యలను తీసుకొని వీరి స్థానంలో వేరే ఉపాధ్యాయులను నియమించాలని దమ్మపేట ఏటీడీవో చంద్రమోహన్ను ఆదేశించారు. సంబంధిత యస్ సీఆర్పి లు పాఠశాలలపై ప్రత్యేక పర్యవేక్షణను వహించి నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల వివరాలను తెలపాలన్నారు.ఈ దిశలోనే ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ఆవిష్కరించి ఐటిఐ ద్వారా విడుదల చేసిన ఉద్దీపకం పుస్తకాన్ని ఉపాధ్యాయులు పిల్లల చేత సరిగా చదివించ లేకపోవడం చేతనే పిల్లలు అక్షరాలను రాయలేకపోతున్నారని ఉపాధ్యాయులపై ఫైర్ అయ్యారు.ఉపాధ్యాయులు ఇంగ్లీష్, గణితం కలసి ఉన్నటువంటి ఉద్దీపకం పుస్తకాన్ని తప్పనిసరిగా పిల్లల చేత చదివించాలని ఆయన కింది స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పిల్లల చదువుల విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించిన సస్పెన్షన్ వేటు తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ ఓ ఉదయభాస్కర్,దమ్మపేట ఏటిడిఏ చంద్రమోహన్, ఎస్పిఆర్పి రాజబాబు,తదితర అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి ఫారెస్ట్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసిన నర్సరీ కార్మికులు

### ఐక్య పోరాటాల ఫలితంగా కనీస వేతనాలు అమలు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్న్యూస్)–** సింగరేణి వ్యాప్తంగా నర్సరీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి యాజమాన్యం కనీస వేతనాలను జీవో ప్రకారం చెల్లించుటకు, 8.33 బోనస్ అమలు, సీఎం పీఎఫ్ సౌకర్యం, హాస్పటల్ సౌకర్యం,బ్యాంకు జీతాలు మార్చి ఒకటో తేదీ నుండి అమలు చేయుటకు నిర్ణయించారు. ఈ క్రమంలో సర్క్యులర్ విడుదలకు కృషిచేసిన సింగరేణి ఫారెస్టరీ అధికారులకు ఏఐటీయూసీ నాయకులు, నర్సరీ కార్మికులు కృతజ్ఞతలు తెలియజేశారు. బుధవారం కొత్తగూడెం సింగరేణి నర్సరీలో కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కృష్ణఫర్ లు పాల్గొని మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా సింగరేణి వ్యాప్తంగా నర్సరీలలో కాంట్రాక్ట్ కార్మికులకు సరైన సౌకర్యాలు లేకుండా, కనీస వేతనాలు లేకుండా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఏఐటీయూసీ తో పాటు ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని అనేక పోరాటాలు చేసిన ఫలితంగా, అలాగే 2022లో జేఏసీగా 18 రోజులు సమ్మె చేసి చట్టబద్ధమైన ఒప్పందం చేసుకున్న ఫలితంగా నేడు సింగరేణి యాజమాన్యం నర్సరీ కార్మికులకు మార్చి ఒకటో తేదీ నుండి జీవో ప్రకారం కనీస వేతనాలు చెల్లించుటకు ఇతర సౌకర్యాలు కల్పించుటకు సర్కులర్ ను విడుదల చేశారని తెలిపారు. అందుకు కృషిచేసిన సింగరేణి డైరెక్టర్స్ కు, ప్రత్యేకంగా సింగరేణి ఫారెస్ట్ అధికారులకు నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారానికి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ తో ఐకమత్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కృష్ణకుమారి, నర్సరీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెనం మీద నుంచి పోయిలో పడ్డట్టు టీచర్ల పరిస్థితి : మాలోత్ గాంధీ నాయక్



**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** ఖమ్మం, వరంగల్, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బిజెపి అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి పార్టీ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా లక్ష్మీదేవి పల్లి మండల పరిధిలోని రేగళ్ల ఆశ్రమ హాస్టల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. అనంతరం గాంధీ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో టీచర్ల పరిస్థితి అద్వానంగా ఉందన్న గాంధీ ప్రభుత్వ ఉపాధ్యాయులకు డి ఏ లు ఇవ్వకుండా కేసీఆర్ మోసం చేశారని విమర్శించారు. పాత పెన్షన్ విధానం అమలు చేసేందుకు కేంద్రం అవకాశం కల్పించినప్పటికీ అప్పట్లో కెసిఆర్ కేంద్రానికి దరఖాస్తు పెట్టుకోకుండా సిపిఎస్ విధానాన్నే కొనసాగించారన్నారు. ఇక తాను అధికారంలోకి వస్తే 317 జీవోను సవరిస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి కూడా అదే దారిలో నడుస్తున్నారని మండిపడ్డారు. టీచర్ల పరిస్థితి పెనం మీద నుంచి పోయిలో పడ్డట్లు అయిందని దుయ్యబట్టారు.పెండింగ్లో ఉన్న టిఏ లు ఎందుకు ఇవ్వటం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులకు జీతాలు చెల్లించకపోవడంతో వారంతా తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ అరాచకాలను ప్రశ్నించాలన్న టీచర్ల సమస్యలను పరిష్కారం కావాలన్నా బిజెపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. 317 జీవో కోసం పోట్లాడిన పార్టీ బిజెపిని ఆయన గుర్తు చేశారు. ఈ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు 66 మోసాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా సరిగా నెరవేర్చలేదని ఆరోపించారు. స్వతంత్రం వచ్చిన 75 ఏళ్లలో 40 ఏళ్లు కాంగ్రెస్ పాలించిందని వారి హయాంలో చేయలేని పనులు మోడీ చేసి చూపించారన్నారు. ఈ కార్యక్రమంలో రావుల రాము. జాటోత్ ఆశ. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మనోవేదనకు గురై పురుగుమందు సేవించి యువకుడి ఆత్మహత్య



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) -** మానసిక వేదనకు గురైన యువకుడు పురుగుల మందు సేవించి బలవన్మరణానికి పాల్పడిన ఘటన జూలూరుపాడు మండలం జడలచింత గ్రామంలో జరిగింది.జూలూరుపాడు ఏఎస్సై కోటేశ్వరావు తెలిపిన వివరాల ప్రకారం... జడల చింత గ్రామానికి చెందిన దబ్బా అరవింద్ కుమార్ (20)అనే యువకుడు పాపకొల్లు గ్రామంలో పూసల శ్రీనివాస చారి అనే గ్రామీణ వైద్యుడి వద్ద అసిస్టెంట్ గా ఉంటూ పనులు నేర్చుకుంటున్నాడని, గత కొంత కాలంగా ముభావంగా ఉంటూ చనిపోతానని తల్లిదండ్రులకు చెబుతూ ఉండేవాడని తెలిపారు. తొందరపడి ఎలాంటి చెడు నిర్ణయం తీసుకోవద్దు తల్లితండ్రులు ధైర్యంగా ఉండమంటూ భరోసా ఇస్తుఉండేవారని, ఈ క్రమంలో అరవింద్ కుమార్ ఈ నెల 18 నమంగళవారం మధ్యాహ్నం మూడున్నర గంటల సమయంలో ఇంట్లో గుర్తు తెలియని పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలో పడి ఉండడాన్ని గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కొరకు ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లారని పేర్కొన్నారు.చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మూడున్నర గంటల సమయంలో మృతి చెందాడని తెలిపారు. మృతుడి తండ్రి దబ్బ నరసింహారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసామని ఏఎస్సై కోటేశ్వరరావు తెలిపారు.

# ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కారం కోసం కృషి చేయండి

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి






**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) -** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో మార్చి 8న జరిగే జాతీయ అదాలత్‌లో ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి పేర్కొన్నారు. బుధవారం బార్ అసోసియేషన్ లైబ్రరీ మీటింగ్ హాల్లో న్యాయవాదులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని తెలిపారు. మోటార్ వాహన ప్రమాద బాధితుల కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు. లోక్ అదాలత్ లో రాజీపడటం వలన కక్షిదారులకు సమయము,డబ్బు వృధా కాజాలదని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారిగా పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి సూచించారు.రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు, బ్యాంకు కేసులను పరిష్కరించుకొనుట కొరకు కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, న్యాయవాదులు ఎమ్మెస్సార్ రవిచంద్ర, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలో చేరిన మంగీలాల్ నాయక్



**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)-** ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కన్వీనర్ గా పని చేస్తున్నా భూక్యా మంగీలాల్ నాయక్ సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. జాతీయ అధికార ప్రతినిధి,టీటీడీ బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి జెండా కపి మంగిలాల్‌ను పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంగిలాల్ నాయక్ మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీలోనే రాజకీయ ఓనమాలు నేర్చుకున్నానని తిరిగి పార్టీ లో చేరడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నర్సిరెడ్డి టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడిగా ఉన్న టైం లో తాను పనిచేశానని ఇప్పుడు వారి ఆధ్వర్యంలో పార్టీలో చేరడం ఆనందంగా ఉందని,పార్టీ సిద్ధాంతాలకనుగుణంగా పనిచేస్తానని వారికి కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగూడెంలో ఉన్నా స్థానిక నాయకులతో కలసి పార్టీ లో క్రియశిలకంగా పనిచేస్తానని చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో తెలంగాణ అధికారంలో వస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. తన జాయినింగ్ సహకారం అందించిన ఖమ్మం పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కేతినేని హరిశ్చంద్ర, టీడీపీ రాష్ట్ర నాయకులు కాప కృష్ణ మోహన్, ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ వంశీ, టీ ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ఆళ్లపల్లిలో వామపక్షాల నిరసన



**ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్) -** ఈనెల 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కార్మిక,ప్రజావ్యతిరేక బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ వామపక్షాల పిలుపుమేరకు బుధవారం ఆళ్లపల్లి భగత్ సింగ్ సెంటర్లో నిరసన తెలిపారు. సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు మెస్సు గోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య,సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కొక్కు సారంగపాణి,సిపిఐ (ఎం-ఎల్)మాస్ లైన్ మండల నాయకులు ఈసం సమ్మన్న పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులున్నప్పటికీ నిధులు రాబట్టుకోవడంలో విఫలమయ్యారని దుయ్యబట్టారు.ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని,సబ్సిడీలు పెంచాలని,రాష్ట్రాలకు నిధులు బదిలీ పెంచాలని డిమాండ్ చేశారు.భీమా రంగంలో 100% ఎఫ్డిఐ ఉపసంహరించుకోవాలని, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.దేశంలో 200 మంది సంపన్నులపై నాలుగు శాతం సంపద పన్ను పెంచాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వజ్జ పగడయ్య,నాయకులు కుంట సహాదేవ్, రేసు సురేందర్,కే నరేష్, మద్దెల వెంకటేశ్వర్లు, కండె రాంబాబు, నాతి దుర్గేష్, గణేష్, కొమ్మ శ్రీను,సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బట్టు ప్రసాద్,డివిజన్ నాయకులుబత్తినిసత్యం, మండల నాయకులు సుభద్ర, వాగబోయిన రాంబాబు,మోకాళ్ళ శేఖర్, సిపిఐ(ఎం-ఎల్)మాస్ లైన్ మండల నాయకులు జోగ సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో డైరెక్టర్ వెంకటేశ్వరరావుకి ఘన సన్మానం



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-** సింగరేణి ప్రాజెక్ట్ ప్లానింగ్ డైరెక్టర్ పి అండ్ పి గా పదవి బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వరరావుని టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాని వీరభద్రం ఆధ్వర్యంలో హెడ్ ఆఫీస్‌లో వారి చాంబర్లో శాలువ కప్పి, పూల మొక్క అందించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, జాయింట్ సెక్రటరీ వాసి కర్ల కిరణ్, సెంట్రల్ కమిటీ మెంబర్లు కాగితపు విజయ్ కుమార్, రాసూరి శంకర్, నాగేంద్ర ప్రసాద్, కంచర్ల శ్రీనివాస్,బ్రాంచ్ సెక్రటరీలు అశోక్ ఫిట్ సెక్రటరీలు సూరజ్, శైలేష్,తిరుపతి, భూపతి, కృష్ణ,సాయి కిరణ్,టీబీజీకేఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగ కొత్తగూడెం బార్ అసోసియేషన్ మీటింగ్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వరాజ్యానికి ప్రతిరూపం, హిందూ రాష్ట్రానికి ప్రేరణ నేటి తరానికి మార్గదర్శి చత్రపతి చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. మొఘల్ సామ్రాజ్యం నుండి దేశాన్ని కాపాడిన శివాజీ మహారాజ్ జీవిత కథ ప్రతి భారతీయునికి ప్రేరణ మార్గదర్శమని పేర్కొన్నారు.

# రైతులకు సూచనలు, సలహాలుకంపెనీ ప్రతినిధులు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** ఇనిస్టిసైడ్స్ ఇండియ లిమిటెడ్ కంపెనీ,ట్రాక్టర్ బ్రాండ్ వారి ఆధ్వర్యంలో ఉత్పత్తి నిర్వహణ దినోత్సం సందర్భంగా టేకులపల్లిమండలంలోని కోయగూడెం గ్రామంలో మందు పిచికారి చేసేటప్పుడు, రైతులు తీసుకోవల్సిన జాగ్రత్తలను బుధవారం వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రములో కంపెనీ సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఎం.నరేష్, ఎన్.ఉపేందర్, కె.రాజేష్, ఎం. సురేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పోలీసులు సీజ్ చేసారు. టేకులపల్లి ఎస్ఐ. పోగుల సురేష్ కథనం ప్రకారం. మండల పరిధిలో పెట్రోలింగ్ చేస్తుండగా లక్ష్మీదేవి పల్లి మండల పరిధిలోగల ముర్రేడు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను గుర్తించి నట్లు తెలిపారు. అనంతరం మంగ్యా తండకు చెందిన డ్రైవర్ బానోత్ శంకర్ అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి ,ఇసుక ట్రాక్టర్ ని స్వాధీన పరుచుకోవడం జరిగిందని పోలీసులు తెలిపారు.

## ఘనంగా ఎంపీ రామ సహాయం రఘురామరెడ్డి పుట్టినరోజు వేడుకలు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్లమెంటు సభ్యులు రాము సహాయం రఘురామిరెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని వినాయక ఫంక్షన్ హాల్‌లో మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి ఎంపీ రామసహాయానికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పగడాల రాంబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని విధాల అభివృద్ధి చేస్తూ జిల్లా ప్రజల మన్ననలు పొందుతున్న ఎంపీ రామ సహాయం రఘురామి రెడ్డి నిత్యం ఆయురారోగ్యాలతో జిల్లా ప్రజల సమస్యల పరిష్కార కోసం కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, పట్టణ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు,చిన్న శెట్టి యుగంధర్, కక్కిరాల రమేష్, యువ నాయకుడు చామర్తి గోపి శాస్త్రి, సీనియర్ నాయకులు అత్తులూరి వెంకటరామారావు, సాయిల నరసింహారావు, గట్ల సర్వేశ్వరరావు, తాళ్ల శంకర్రావు, పసుమర్తి చినబాబు, చక్రధరరావు,అయ్యప్ప, చిలకా శ్రీను, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## చీకటి కార్తీక్ కు మంత్రి పొంగులేటి అభినందన

### పార్టీ గెలుపులో యువజన నాయకుల పాత్ర కీలకం

### ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచన



**చుంచుపల్లి,సూర్య(మేజర్‌న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా నియమితులై ప్రమాణస్వీకారం చేసిన అనంతరం తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని చీకటి కార్తీక్ హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చీకటి కార్తీక్ ను మంత్రి పొంగులేటి అభినందించారు. పార్టీ గెలుపులో యువజన నాయకుల పాత్ర కీలకమన్నారు. రాబోవు స్థానిక ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తి స్థాయిలో ప్రజల్లోకి వెళ్ళేలా యువజన నాయకులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా యువజన విభాగం తరుపున విస్తృతంగా సేవా కార్యక్రమాలను చేపట్టాలని చీకటి కార్తీక్ కు మంత్రి పొంగులేటి సూచించారు.

## నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలి

### వినతిపత్రం అందచేసిన గిరిజన రైతులు



**చర్ల,సూర్య (మేజర్ న్యూస్)–** తెగుళ్లు,తామర పురుగు కారణంగా నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని చర్ల మండలం మొగళ్ళపల్లి గ్రామ పంచాయతీ ఆనందకాలనీ గ్రామానికి చెందిన గిరిజన రైతులు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం వీరంతా సిపిఎం మండల కార్యదర్శి మచ్చా రామారావు నేతృత్వంలో వ్యవసాయ శాఖ కార్యాలయానికి చేరుకొని మండల వ్యవసాయ అదికారి లావణ్యకు వినతిపత్రం అందచేసారు. 80 శాతం పెట్టుబడులు పెట్టి పంట చేతికి అందే సమయంలో తెగుళ్లు వ్యాపించడంతో ఆర్ధికంగా తీవ్రంగా నష్టపోయామని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఉద్యానవన శాఖ అదికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టపోయిన పంటను సర్వే చేసి నివేదికను ప్రభుత్వానికి అందచేయాలన్నారు. ప్రభుత్వం సర్వే ఆదారంగా నష్టపరిహారం అందచేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పొడుపుగంటి సమ్మక్క,పామర్ బాలాజి, గిరిజన రైతులు శ్యామల వెంకటేష్, వీసంపల్లి రమేష్, కుర్సం రాంబాబు, టి కృష్ణ, టి శ్రీను పాల్గొన్నారు.

## మారుమూల ఏజెన్సీ గ్రామంలో ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ పర్యటన







### మణుగూరు, అశ్వాపురం, రేంజ్ పరిధిలో అటవీ ప్లాంటింగ్ భూముల పరిశీలన

### అడవులను కాపాడటం అందరి బాధ్యత

### అటవీ శాఖ అధికారుల విధులకు ఆటంకం కలిగితే తగిన చర్యలు తప్పవు

### రాష్ట్ర పోలీస్ శాఖ, అటవీశాఖ, అధికారుల దృష్టికి తీసుకు వెళ్తా : సి.సి.ఎఫ్. భీమ్లా నాయక్

**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)–** మణుగూరు, అశ్వాపురం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో మనుబోతులగూడెం సెక్షన్ పరిధిలో అన్యకాంతమైన 250 హెక్టార్ల ఫారెస్ట్ భూములను స్వాధీనం చేసుకొని 2025 ,26 సంవత్సరంలో ప్లాంటింగ్ వేయడానికి కందకాలు తొవ్వించిన ప్రాంతాన్ని మరియు వేములూరు బీట్ పరిధిలో నూతనంగా నిర్మించిన ఎఫ్ఎస్ ఓఎఫ్‌బిఓ క్వార్టర్స్‌ని పరిశీలించి, వీటి చుట్టూ ఫినిషింగ్, నర్సరీ ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. తదుపరి స్థానిక ఫారెస్ట్ అధికారులకు పలు సూచనలను అందించారు అనంతరం మొండికుంట నర్సరీని పరిశీలించి బీట్ ఆఫీసర్ ని అభినందించారు.

### అటవీ భూములను కాపాడటం మనందరి బాధ్యత సిసిఎఫ్

మనుబోతులగూడెం సెక్షన్ పరిధిలో వలస గొత్తి కోయలు అటవీ భూములను పోడు భూములగా మార్చిన సుమారు 250 హెక్టర్ల అన్యకాంతమైన అటవీ భూములను తిరిగి స్వాధీనం చేసుకొని ప్లాంటింగ్ నిర్మాణానికి కందకాలతో తొవ్వించిన సెక్షన్ ఆఫీసర్ పూనెం నాగరాజుని, బీట్ ఆఫీసులను ఆయన అభినందించారు. రేంజ్ పరిధిలో మారుమూల ఏజెన్సీదట్టమైన అడవి ప్రాంతంలో ఇంతటి సాహసం చేసి అడవి భూముని కాపాడటానికి ఆయన చేసిన ప్రయత్నాన్ని ఆయన ప్రశంసించారు.

### అటవీ భూములను కాపాడే అధికారులకు అధికారులకు విధులకు ఆటంకం కలిగిస్తే, రాష్ట్ర అటవీ, పోలీస్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్తాం భీమ్లా నాయక్.

మణుగూరు ఫారెస్ట్ సబ్ డివిజనల్ పరిధిలో అన్యక్రంతమైన అటవీ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడంలో అటవీ శాఖ సిబ్బందికి ప్రజలు ప్రజాప్రతినిధులు, పర్యావరణ ప్రేమికులు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అడవిని కాపాడటం మనందరి బాధ్యతని ఆయన అన్నారు. అన్యకాంతమైన భూములను తిరిగి స్వాధీనం చేసుకునే క్రమంలో అటవీ శాఖ సిబ్బందికి, అధికారులకు విధులకు ఆటంకం కలిగించే విధంగా ఎవరు పాల్పడ్డప్పటికీ శాఖ పరమైన కఠినమైన చర్యలు తీసుకుంటామని. ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, ఈ విషయంపై రాష్ట్ర అటవీశాఖ, పోలీస్ శాఖ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారికి తగిన సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి జి.కిష్ట గౌడ్, ఎఫ్డిఓ మహమ్మద్ ముక్బుద్ అశ్వాపురం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సిద్ధబోయిన రమేష్, మణుగూరు, అశ్వాపురం ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన కొమరం వారి ఇలవేల్పు శ్రీ రెక్క రామక్క జాతర



ప్రత్యేక పూజలు నిర్వహించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య.



**ఆళ్ళపల్లి సూర్య(మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో కొమరం వంశీయుల ఇలవేల్పు శ్రీ రెక్కల రామక్క జాతర బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగే ఈ జాతరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు వివిధ జిల్లాల నుండి కొమరం వంశీయులు హాజరై ఎంతో భక్తిశ్రద్ధల నడుమ జాతరను నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య బుధవారం శ్రీ రెక్కల రామక్క ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొమరం వంశీయుల ఇలవేల్పు ఆరాధ్య దైవమైన శ్రీ రెక్కల రామక జాతర ప్రత్యేక ఎంతో భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఈ జాతరకు జిల్లా నలుమూలలల నుండి భక్తులు హాజరై ముక్కులు చెల్లించుకుంటారని అన్నారు. ఇప్పటికే జాతర నిర్వహణ కమిటీ అన్ని ఏర్పాటులు చేసిందని శ్రీ రెక్కల రామక్క జాతరకు విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా కమిటీ ఆధ్వర్యంలో మంచినీటి వసతి ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే కొత్తగూడెం నుండి ఇల్లందు నుండి ప్రతి గంటకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా ఉందని తెలిపారు. అలాగే మునుముందు ఈ జాతరను మరింత వైభవకేతంగా నిర్వహించేందుకు కొమరం వంశీయుడు ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు. కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పు శ్రీ రెక్కల రామక్క దేవుడని అందుకే భక్తులు జాతరకు విచ్చేసి మొక్కలు చెల్లించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రెక్క రామక్క జాతర నిర్వహణ కమిటీ, ఆలయ కమిటీ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోటిస్వామి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు –ఎమ్మెల్యే జారే



**దమ్మపేట, సూర్య(మేజర్‌న్యూస్)–** మండలపరిధిలోని నాచారం గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజులపాటి కోటిస్వామి అనారోగ్యంతో బుధవారం మరణించగా వారి పార్థివ దేహంపై స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీ జెండాను ఉంచి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోటిస్వామి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. వారు పార్టీకి అందించిన సేవలు పార్టీ అభివృద్ధి కోసం చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.